WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 182 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 24 జూన్ 2025 | వెల : 2-00





## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ సక్సెస్

- సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించింది
- ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుంది
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

- దేశీయ అవసరాలకు మన వద్ద 15-16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం.
- హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ స్టోక్ తగిలే ప్రమాదం
- వంట గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది.
- దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది.



## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?

- భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలు
- పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి.
- 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు



# ఇది డబుల్ పవర్

- రాజకీయ పాలనతోనే అభివృద్ధి
- అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలి
- నియోజకవర్గాల బాధ్యత ఎమ్మెల్యేలు, ఎంపీలదే
- మనందరి ఉమ్మడి టార్గెట్ 2029, 2047
- 3 పార్టీలు అధికారంలో ఉన్నా ఏ సమస్యా రాలేదు
- సహకరిస్తున్న పవన్, కేంద్రం, పురందేశ్వరికి థ్యాంక్స్
- వచ్చే నాలుగేళ్లలో ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం
- పట్టణాల్లో 2 సెంట్లు.. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు
- ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యం
- యోగా డే స్ఫూర్తితో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్ర
- 'సుపరిపాలనలో తొలి అడుగు'
- కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'డబుల్ ఇంజన్' సత్తా చాటాం.. అన్నీ చేసేశామని చెప్పడం లేదు
- కానీ ఊహించినదానికంటే ఎక్కువే చేశాం: ముఖ్యమంత్రి

3



### పిచ్చి వేషాలు వేస్తే

## తొక్కి నారతీస్తాం

- అధికారం పోయినా వారిది రౌడీయిజమే
- అసాంఘిక చర్యలను అసలు సహించం
- మాది మంచి ప్రభుత్వం.. మెతకది కాదు
- మళ్లీ ఆ ప్రభుత్వం రావడం కల్ల
- మా ఐక్యతను ఎవరూ చెడగొట్టలేరు
- తాటాకు చప్పుళ్లకు భయపడం
- అధికారం పోయినా వారిది రౌడీయిజమే
- విపక్షంలో ఉన్నా మూర?పు వైఖరి మారలేదు
- కూటమి కనీసం 15-20 ఏళ్లుండాలి
- 'సుపరిపాలనలో తొలి అడుగు'లో తేల్చిచెప్పిన పవన్ కల్యాణ్

## గెలిచింది ప్రజలు



- నాటి విధ్వంస పాలనపై తిరగబడ్డారు..
- ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పారు
- ఉద్యోగులు ప్రభుత్వానికి గుండె..
- అధికారులూ ప్రజలకు దగ్గరవ్వాలి: లోకేశ్

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వామ్యం గెలిచిన రోజు, బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని ఎన్నికల ఫలితాలను ఉద్దేశించి రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మిగతా3లో



## 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి.. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం.
- ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయుల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది.
- "ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది.

### ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా

## వైఎస్సార్‌సీపీదే అధికారం

- పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి
- చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం కావడమే కాదు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనమయ్యేలే చేశారు
- 'వైఎస్సార్సీపీలో క్రియాశీలక విభాగంలో ఉన్న మీ అందరి పాత్ర చాలా కీలకమైంది
- గతంలో మనకు అసెంబ్లీ ఎన్నికలకు మించి స్ధానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు
- పంచాయతీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు మీరంతా చొరవ తీసుకోవాలి
- రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే గ్రాస్ రూట్ లెవల్‌లో బలంగా ఉండాలి.



స్వర్ణసాగరం తాడేపల్లి

కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు, కక్షసాధింపు చర్యలు, వేధింపులు, రెడ్‌బుక్ రాజ్యాంగం ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్సీపీ రికార్డు మెజార్టీలతో గెలుస్తుందని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. - మిగతా3లో



# లోకేశ నెంబర్ 2

*లోకేశ్ ను కేవలం మంత్రిపదవిలో చూడటానికి వీలులేదు. క్రమేపీ లోకేశ్ తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబుని దాటేసేందుకు ప్రయత్నాలు ఎప్పుడో ప్రారంభించినా ఇప్పుడిప్పుడే సఫలమవుతున్నట్లు కనిపిస్తున్నాయి. లోకేశ్ 2014 ఎన్నికలకు ముందు వరకూ బ్యాక్ ఎండ్ లో పార్టీలో పనిచేసినా ఎవరికీ పెద్దగా ఆయనపై ఒక అభిప్రాయం లేదు. కానీ 2014 ఎన్నికల్లో మంత్రి అయిన నాటి నుంచి పార్టీపై పట్టు సంపాదించుకున్నారు అర్హత ఉన్నోళ్లు టెన్షన్ పడక్కర్లేదు. కార్యకర్తల సంక్షేమం కోసం నారా లోకేశ్ తీసుకు వచ్చిన బీమా పథకాలు కానీ, కార్యకర్తలకు అన్యాయం జరిగితే వెంటనే స్పందించే తీరు కానీ, కార్యకర్తల వెన్నంటే ఉంటాననే బలమైన సంకేతాలు పంపడం వల్ల కానీ ఇప్పుడు పసుపు పార్టీ కార్యకర్తల నరనరాల్లో నారా లోకేశ్ నామస్మరణ మాత్రమే వినపడుతుంది.*

స్వర్ణసాగరం విజయవాడ

కూటమి ప్రభుత్వంలో నారా లోకేశ్ నిదానంగా కీలకంగా మారుతున్నారు. లోకేశ్ ను కేవలం మంత్రిపదవిలో చూడటానికి వీలులేదు. క్రమేపీ లోకేశ్ తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబుని దాటేసేందుకు ప్రయత్నాలు ఎప్పుడో ప్రారంభించినా ఇప్పుడిప్పుడే సఫలమవుతున్నట్లు కనిపిస్తున్నాయి. లోకేశ్ 2014 ఎన్నికలకు ముందు వరకూ బ్యాక్ ఎండ్ లో పార్టీలో పనిచేసినా ఎవరికీ పెద్దగా ఆయనపై ఒక అభిప్రాయం లేదు. కానీ 2014 ఎన్నికల్లో మంత్రి అయిన నాటి నుంచి పార్టీపై పట్టు సంపాదించుకున్నారు. నేతలను పక్కన పెట్టారు. కేవలం కార్యకర్తలనే దగ్గరకు తీసుకునే నేతగా నారా లోకేశ్ పేరు సంపాదించుకున్నారు. నారా లోకేశ్ కార్యకర్తల సంక్షేమాన్నిపట్టించుకోవడంలో చంద్రబాబు కంటే ముందున్నారన్న మాట ప్రతినోటా పార్టీలో వినపడుతుంది.. అర్హత ఉన్నోళ్లు టెన్షన్ పడక్కర్లేదు. కార్యకర్తల సంక్షేమం కోసం నారా లోకేశ్ తీసుకు వచ్చిన బీమా పథకాలు కానీ, కార్యకర్తలకు అన్యాయం జరిగితే వెంటనే స్పందించే తీరు కానీ, కార్యకర్తల వెన్నంటే ఉంటాననే బలమైన సంకేతాలు పంపడం వల్ల కానీ ఇప్పుడు పసుపు పార్టీ కార్యకర్తల నరనరాల్లో నారా లోకేశ్ నామస్మరణ మాత్రమే వినపడుతుంది. చెప్పాలంటే క్యాడర్ విషయానికి వచ్చేసరికి చంద్రబాబు లోకేశ్ కంటే కొంత వెనకబడి ఉన్నారనే అనుకోవాలి. లోకేశ్ మాట పార్టీలో చెల్లుబాటు - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక






**టెల్అవీవ్/టెహ్రాన్, జూన్ 23:** తమ అణు కేంద్రాలపై బీ2 బాంబర్లతో విరుచుకుపడ్డ అమెరికాపై ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇరాన్.. సోమవారం రాత్రి ప్రతీకార దాడులను ప్రారంభించింది. ఖతార్, ఇరాక్‌లోని అమెరికా బేస్‌లపై ఆరు క్షిపణులతో దాడులు జరిపింది. పశ్చిమాసియాలో అమెరికా మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలు వెనువెంటనే స్పందించి, ఇరాన్ దాడులను సమర్థంగా అడ్డుకున్నా.. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెనువెంటనే ఖతార్‌తోపాటు.. బహ్రెయిన్, కువైత్, ఇరాక్‌లోని గగనతల వ్యవస్థలను అమెరికా యాక్టివేట్ చేసింది. సైరన్లు మోగాయి. ఖతార్, కువైత్‌లు తమ గగనతలాన్ని మూసివేశాయి. ఖతార్‌లోని అల్-ఉదైద్‌లో ఉన్న అమెరికా బేస్(గల్ఫ్‌లోనే అమెరికాకు చెందిన అతిపెద్ద ఎయిర్‌వేస్)ను తమ క్షిపణులు తాకినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించింది. తమ ఆపరేషన్‌కు 'ద బ్లెస్సింగ్ ఆఫ్ విక్టరీ'గా నామకరణం చేసినట్లు తెలిపింది. "ఇరాన్‌పై అమెరికా ఎన్ని బాంబులు వేసిందో.. అంతే సంఖ్యలో మేము అమెరికా బేస్‌లపై క్షిపణులను ప్రయోగించాం" అంటూ ఓ ప్రకటన చేసింది. ఈ దాడులపై ఖతార్‌కు ముందుగానే సమాచారం అందించామని వివరించింది. అయితే.. వైట్‌హౌస్ వర్గాలు తమ గగనతల రక్షణ వ్యవస్థలు ఇరాన్ క్షిపణులను సమర్థంగా ఎదుర్కొన్నట్లు తెలిపాయి. ఇరాన్ నుంచి మధ్య, దీర్ఘశ్రేణి క్షిపణులు వచ్చినట్లు నిర్ధారించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిచ్యువేషన్ రూమ్ నుంచి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వివరించాయి. కాగా.. ఖతార్, ఇరాక్‌తోపాటు.. బహ్రెయిన్, కువైత్‌లోని అమెరికా బేస్‌లపైనా దాడులు జరిగినట్లు ఇరాన్, ఇజ్రాయెల్ మీడియాలు నివేదించాయి. ఇరాన్ దాడులపై ఖతార్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌కు తగిన గుణపాఠం చెబుతామని ప్రకటించింది. ఈ దాడులను సౌదీ అరేబియా ఖండించింది. కాగా.. దోహాలోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. వీలైనంతగా ఇళ్లలోనే ఉండాలని సూచించింది. ఖతార్‌లోని భారతీయ రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. ఇటు కేరళ నుంచి ఖతార్ బయలుదేరిన విమానాలను వెనక్కి రప్పించినట్లు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. ఖతార్‌లో గగనతలాన్ని మూసివేసినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. (అటు సోమవారం ఉదయం నుంచి ఇరాన్‌పై ఇజ్రాయెల్ తన దాడులను కొనసాగించింది. ఈ దాడుల్లో ఇరాన్ వాయుసేనకు తీవ్రంగా నష్టం వాటిల్లగా.. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) ప్రధాన కార్యాలయంపై జరిపిన దాడుల్లో పలువురు గార్డ్స్ మృతిచెందారు. ఫోర్డో అణుకేంద్రానికి దారితీసే మార్గాలను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) ధ్వంసం చేసింది. రాజకీయ ఖైదీలు, విదేశీయులను నిర్బంధించే టెహ్రాన్‌లోని ఎవిన్ జైలును ఇజ్రాయెల్ డ్రోన్లు బద్ధలు కొట్టగా.. అందులో బందీలుగా ఉన్న వారికి స్వేచ్ఛను ప్రసాదించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ తన ప్రతీకారదాడులను కొనసాగించగా.. టెల్అవీవ్ శివార్లలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. అటు ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి రష్యా అధినేత పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాము యుద్ధంలో జోక్యం కల్పించుకోకపోవడానికి కారణాలను పుతిన్ వివరించారు.

**అర్ధరాత్రి ఉద్రిక్తత..**

ఐడీఎఫ్ వాయుసేన 50కి పైగా యుద్ధ విమానాలతో సోమవారం ఉదయం నుంచి పలు దఫాలుగా ఇరాన్‌లోని తబ్రీజ్, మహాబాద్, షాహిద్ బేహస్తి, మష్హాద్, హమేదాన్, డెజ్ఫూల్ ఎయిర్‌బేసలను టార్గెట్‌గా చేసుకుంది. ఈ విమానాశ్రయాలు టెహ్రాన్‌తోపాటు.. తూర్పు, పశ్చిమ, మధ్య ఇరాన్‌లో ఉన్నాయి. ఈ దాడుల్లో 15 యుద్ధ విమానాలు, ఒక హెలికాప్టర్ ధ్వంసమైనట్లు ఐడీఎఫ్ పేర్కొంది. అందుకు సంబంధించిన వీడియో ఫుటేజీని మీడియాకు విడుదల చేసింది. ధ్వంసమైన విమానాల్లో ఎఫ్-14 ట్యామ్‌కామ్, ఎఫ్-5తోపాటు.. ఒక ఇంధన సరఫరా జెట్(కేసీ-707) ఉన్నట్లు వివరించింది. గడిచిన 10 రోజుల్లో తాము జరిపిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 30 యుద్ధ విమానాలు, ఎనిమిది హెలికాప్టర్లు(ఏహెచ్-1జే) ధ్వంసమైనట్లు వెల్లడించింది. "ఇక ఇరాన్ యుద్ధ విమానాలు గాల్లోకి ఎగిరే అవకాశం లేకుండా రన్‌వేలు, హ్యాంగర్లు, ఇతర వనరులను నష్టపరిచాం" అని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది.

**అణు కేంద్రాలపై దాడుల పరంపర**

అమెరికా బాంబర్లు విరుచుకుపడిన ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాల వద్ద ఐడీఎఫ్ సోమవారం దాడులు జరిపింది. ఫోర్డో అణు కేంద్రం వద్ద రహదారి వ్యవస్థను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. ఇక్కడ సైనికులతో కూడిన ఓ వాహనాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు వివరించింది. "ఇకపై ఫోర్డోలోకి ఏ వాహనం వెళ్లదు..! లోపల ఉన్న వాహనాలు బయటకు రావు" అని ప్రకటించింది. నతాంజ్, ఇస్ఫహాన్‌పైనా దాడులు జరిగినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. అయితే.. ఫోర్డో వద్ద ఇజ్రాయెల్ భూతల దాడులతో గ్రౌండ్ ఆపరేషన్‌ను నిర్వహించనున్నట్లు సమాచారం. అమెరికా దాడుల్లో రియాక్టర్లు, సెంట్రీఫ్యూజ్‌లకు నష్టం వాటిల్లకపోవొచ్చనే అభిప్రాయాలను అంతర్జాతీయ విశ్లేషకులు వెల్లడించడంతో.. క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగి, పని పూర్తిచేయాలని నెతన్యాహు సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి అమెరికా ఈ దాడిలో పాలుపంచుకోకుండా ఉండి ఉంటే.. ఇజ్రాయెల్ సోమవారమే గ్రౌండ్ ఆపరేషన్‌కు వ్యూహాలు సిద్ధం చేసుకున్నట్లు 'యెదిహౌత్ అహ్రునోత్' వార్తాసంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. కాగా.. అమెరికా దాడులతో ఫోర్డో అణు కేంద్రానికి భారీ నష్టం వాటిల్లినట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ) చీఫ్ రాఫెల్ గ్రాసీ వ్యాఖ్యానించారు.

# 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత!

**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరిట ఇరాన్‌పై ఇజ్రాయెల్ తన దాడులను మరింత తీవ్రతరం చేసింది. మరోవైపు.. అణుకేంద్రాలే లక్ష్యంగా అమెరికా సైతం విరుచుకుపడింది. ఈ పరిణామాలతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇప్పటికే సురక్షిత బంకర్‌లోకి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం ఆయనకు భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. సుప్రీం లీడర్ కనుసన్నల్లో నడిచే ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ సీనియర్ అధికారులకూ ఆ విభాగం గురించి తెలియదట. ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే సుప్రీం లీడర్ భద్రత కోసం ఎవరికీ తెలియని అత్యంత రహస్య యూనిట్‌ను రంగంలోకి దించినట్లు సమాచారం. ముందుగానే తనిఖీ చేసిన సిబ్బంది ఆయనకు రక్షణగా ఉన్నట్లు టెహ్రాన్ వర్గాలను ఉటంకిస్తూ ఓ అంతర్జాతీయ వార్తాసంస్థ తెలిపింది. "ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది. ఈ రహస్య యూనిట్ 24



గంటలూ విధుల్లో ఉంది" అని సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు పేర్కొంది.

**ఖమేనీకి అగ్నిపరీక్ష**

సాధారణ పరిస్థితుల్లో ఖమేనీ.. సెంట్రల్ టెహ్రాన్‌లోని 'బీత్ రహ్బరి'గా పిలిచే అత్యంత సురక్షితమైన నివాసంలో ఉంటారు. అక్కడి నుంచే విధులు నిర్వహిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో తప్ప.. చాలా అరుదుగా బయటకు వస్తారు. ఇటీవల ఇజ్రాయెల్ ఖమేనీ నివాసంతోపాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉండే మోనిరియే ప్రాంతంలో వైమానిక దాడులు జరిపింది. అదేవిధంగా ఆయా దాడుల్లో అనేక మంది సీనియర్ సైనికాధికారులు, అణుశాస్త్రవేత్తలను మట్టుబెట్టింది. ఖమేనీని హతమారిస్తేనే యుద్ధం ముగుస్తుందని నెతన్యాహు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ పరిణామాలతో ఆయన్ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. అమెరికా దాడుల అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. ఎటువంటి సిగ్నళ్లకు అందకుండా ఉండటానికి ఖమేనీ ఉన్న ప్రదేశంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌లను పూర్తిగా నిలిపివేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. భారీ భద్రత మధ్య అత్యంత సురక్షితమైన బంకర్‌లో ఆయన ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం. అత్యంత సన్నిహితులైన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుత పరిస్థితులు, టెహ్రాన్ ప్రతిదాడుల గురించి ఆయనతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఖమేనీ తన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ ఓ కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఐఆర్‌జీసీలోని కీలక పదవులకు నియమించాల్సిన కమాండర్ల పేర్లను కూడా ప్రకటించినట్లు పేర్కొంది.

## 350కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా..

**కీవ్:** కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో..కీవ్‌పై 350కి పైగా డ్రోన్లు, 11 క్షిపణులతో విరుచుకుపడినట్లు



ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో 10మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా.. అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసం అయినట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారని..వారిని బయటకు తీసుకువచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికత్స అందిస్తున్నామని.. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. కీవ్‌పై చేసిన దాడిలో రష్యన్ దళాలు ఉత్తర కొరియాకు చెందిన ఆయుధాలను ప్రయోగించాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. ఇదే విధంగా కిమ్ మాస్కోకు ఆయుధాలను, సైన్యాన్ని పంపిస్తే యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలనే తమ డిమాండ్‌ను సోమవారం యూకే పర్యటనకు వెళ్లిన తమ దేశ రక్షణ మంత్రి మరోసారి ప్రపంచ దేశాలకు వినిపించనున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఈ వారం హేగ్‌లో జరిగే నాటో శిఖరాగ్ర సమావేశానికి ముందు తాను లండన్‌లో ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌తో సమావేశం అవ్వనున్నట్లు తెలిపారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించాలని జెలెన్‌స్కీ పశ్చిమ దేశాలను కోరారు. ప్రజలు నివాసం ఉండే భవనాలే లక్ష్యంగా రష్యా దాడి చేసిందని, వాటిని ధ్వంసం చేసిందని ఆరోపించారు. మాస్కో యుద్ధాన్ని పొడిగిస్తోందని ప్రతీరోజు ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు తీస్తోందని వాపోయారు. అమెరికా మౌనం వల్ల తమ దేశంలో పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా.. కీవ్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోవడం, క్రిమియా, మరో నాలుగు ప్రావిన్స్‌లు తమకు చెందుతాయని అంగీకరించడం వంటివి నెరవేరిస్తే యుద్ధం ముగింపుపై ఆలోచిస్తామని పుతిన్ పలుమార్లు పేర్కొన్నారు.

## ఒమన్‌లో ఇక ఆదాయంపై ట్యాక్స్.. గల్ఫ్ దేశాల్లో తొలిసారిగా



ఇంటర్నెట్ డెస్క్: గల్ఫ్ దేశాల్లో ఒకటైన ఒమన్ ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల గురించి అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా ఆదాయంపై పన్ను వేయాలనుకుంటోంది. 2028 నుంచి అమల్లోకి తీసుకురావాలని చూస్తోంది. ఏడాదికి 42 వేల రియాల్స్ (1.09 లక్ష డాలర్లు) కంటే ఎక్కువ సంపాదించేవారికి 5 శాతం చొప్పున పన్ను వేయాలని ఒమన్ భావిస్తోంది. పన్ను పరిధిలోకి వచ్చే వారి సంఖ్య 1 శాతంగా ఉండొచ్చని అంచనా వేస్తోంది. ఇది అమల్లోకి వస్తే ఆదాయంపై పన్ను వేస్తున్న తొలి గల్ఫ్ దేశంగా ఒమన్ నిలవనుంది. గల్ఫ్ దేశాలకు ముడిచమురే ప్రధాన ఆదాయ వనరు. గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్‌లోని ఆరు దేశాలూ ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్నాయి. ఈ ఏడాది మాత్రం సౌదీ అరేబియా, బహ్రెయిన్ దేశాలు ద్రవ్యలోటు ఎదుర్కొనే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి. అయితే, అంతర్జాతీయంగా శిలాజ ఇంధనాలకు డిమాండ్ తగ్గుతున్నందున దీర్ఘకాలంలో ఆదాయపు పన్ను వంటి సంస్కరణలు వంటివి తీసుకురావాల్సిన అవశ్యకత ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో చమురుపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని ఒమన్ భావిస్తోంది. తద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికి వెచ్చించాలనుకుంటున్నట్లు ఒమన్ ఆర్థిక మంత్రి బిన్ మహ్మద్ అల్ సఖ్రి తాజాగా పేర్కొన్నారు. జీసీసీలోని ఇతర దేశాలకు ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆదర్శం కావొచ్చని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆయా దేశాలు కూడా క్రమంగా ఆదాయపు పన్ను వైపు మళ్లే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఆదాయంపై పన్ను ఉండదన్న కారణంతోనే ఇతర దేశాల్లోని సంపన్న వర్గాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఏర్పరచుకోవడం గమనార్హం.

## త్వరలో సైన్యానికి సరికొత్త గన్స్ డీఆర్డీవోకు భారీ ఆర్డర్ ఇచ్చిన సైన్యం..!




భారత సైనికులకు త్వరలో అత్యాధునిక గన్‌లు అందనున్నాయి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న స్టెర్లింగ్ కార్బైన్‌ల స్థానంలో ఈ కొత్త గన్‌లను సైన్యం ఇవ్వనున్నది. క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్‌లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్త అత్యాధునిక గన్‌ల తయారీ కోసం సైన్యం డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్‌లకు ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీ రూ.2వేలకోట్ల విలువైన ఒప్పందానికి సంబంధించి డీఆర్డీవో, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ ఎల్-1 బిడ్డర్స్‌గా ఎంపికయ్యాయి. 5.56ఐ45 %ఎఎ జూదీ% కార్బైన్‌ను డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్ రూపొందించాయి. ఈ కార్బైన్‌ను భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు చెందిన పుణే యూనిట్లో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నది. భారత సైన్యం ప్రస్తుతం 1940లో రూపొందించిన సబ్-మెషిన్ గన్ అయిన స్టెర్లింగ్ కార్బైన్‌ను ఉపయోగిస్తోంది. సైన్యం చాలా కాలంగా స్టెర్లింగ్ కార్బైన్‌ను భర్తీ చేయడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితులకు స్టెర్లింగ్ కార్బైన్ సరిపోతదని సైన్యం భావించింది. ఈ క్రమంలోనే చాలారోజుల నుంచి క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్స్ కోసం ప్రయత్నిస్తున్నది. పూణేలోని డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ కొత్త కార్బైన్‌ను రూపొందించాలని నిర్ణయించుకుంది. 5.56ఐ45 %ఎఎ జూదీ% కార్బైన్ చిన్న, తేలికపాటి కార్బైన్ కావడంతో ఎన్‌కౌంటర్లలో ఖచ్చితమైన ప్రతిస్పందన ఇవ్వనుండగా.. ఇందులో అనేక ఆధునిక ఫీచర్స్ ఉన్నాయి. ఆప్టిక్స్, లేజర్ డిజిగ్నేటర్స్ తదితర యాక్సెసరీస్ డిజైన్‌ల ఇన్‌స్టాల్ చేయబడి ఉంటాయి. ఈ డీల్‌లో దాదాపు 4లక్షలకుపైగా గన్స్ తయారు చేసి సైన్యానికి అందించనున్నట్లు తెలుస్తున్నది.

## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో 'ఆపరేషన్ సిందూర్' సక్సెస్

**దిల్లీ:** ఉగ్రవాదులకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గాం ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తన రెండో ఏడాది పదవీకాలం (ఆగస్టు 2023- జులై 2024)లో చేసిన 51 ప్రసంగాల కలెక్షన్‌తో రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించిందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండవ సంవత్సరం పదవీ కాలంలో చేసిన 51 ప్రసంగాలతో కూడిన కలెక్షన్‌ను రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ఆవిష్కరించారు. ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుందని పేర్కొన్నారు. వింగ్స్ టు అవర్ హోప్స్ వాల్యూమ్- 2 అనే ఈ గ్రంథం 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలనే లక్ష్యాన్ని సాధించేందుకు ఓ మార్గనిర్దేశకత్వాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్.మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?

న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిపై దర్యా ప్తు సంస్థలు తమ విచారణను కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ముష్క రులకు సంబంధించిన పలు విషయా లు వెలుగు చూస్తున్నాయి. జమ్మూ ప్రాంతంలో రెండేళ్లుగా యాక్టివ్‌గా ఉన్న ఈ



ముష్కరులు.. భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలున్నాయి. పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి. ఈ ఉగ్రవాదులు పూంచ్‌లోని డెహ్రా కి గలి (డీకేజీ) ద్వారా భారత్‌లోనికి చొరబడి 2022 చివర లేదా 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడయ్యింది. జమ్ము ప్రాంతంలో ఒక సంవత్సరానికి పైగా చురుకుగా ఉన్న ఈ బృందం 2024 ద్వితీయార్థంలో భారత భద్రతా దళాలపై దాడులకు తెగబడిందని తెలుస్తోంది. ఈ ముష్కరుల బృందం తొలిసారిగా 2023 డిసెంబర్ 21న పూంచ్‌లోని సురాన్‌కోట్‌లోని బుఫ్లియాజ్ ప్రాంతంలో జరిగిన దాడిలో పాల్గొంది. నాటి దాడిలో నలుగురు భారత ఆర్మీ సైనికులు మరణించారు. 2024 మేలో బక్రాబల్ మొహల్లా వద్ద భారత వైమానిక దళ కాన్వాయ్‌పై జరిగిన మెరుపుదాడిలోనూ వీరి ప్రమేయం ఉందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. పూంచ్‌లోని దట్టమైన అడవులు, పర్వత ప్రాంతాలలో నెలల తరబడి కార్యకలాపాలు సాగించిన ఈ బృందం 2024లో కశ్మీర్‌కు తన స్థావరాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ముందు వీరు సమావేశమయ్యారని దర్యాప్తులో వెల్లడయ్యింది.

## కులం పేరుతో దూషిస్తూ.. ఇండిగో సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

**న్యూఢిల్లీ:** ఇండిగో ఎయిర్‌లైన్స్ ట్రైనీ పైలట్ ఒకరు.. సంచలన ఆరోపణలకు దిగారు. తనను కులం పేరుతో అతిదారుణంగా దూషించారంటూ సహచరులపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురుగ్రామ్‌లోని ఎయిర్‌లైన్స్ హెడ్‌క్వార్టర్స్ ఈ ఘటన జరగ్గా.. పోలీసులు ఈ వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం చేశారు. బెంగళూరుకు చెందిన శరణ్ కుమార్(35) అనే ఇండిగో ట్రైనీ పైలట్.. ఎమ్మార్ క్యాపిటల్ టవర్ 2లో జరిగిన మీటింగ్‌కు హాజరయ్యారు. ఆ టైంలో మరో ముగ్గురు ఉద్యోగులు అతన్ని ఉద్దేశించి దారుణమైన వ్యాఖ్యలు చేశారు. శరణ్ తండ్రి అశోక్ కుమార్ చేసిన ఫిర్యాదులో.. "కాక్ పిట్‌లో కూర్చుని విమానం నడిపేందుకు నీకు(శరణ్‌ను ఉద్దేశించి..) అర్హత లేదు. ఇండిగోలో గుమాస్తాగా కాదు కదా.. కనీసం మా బూట్లు నాకడానికి కూడా నువ్వు పనికి రావు. పోయి.. మీ తాతముత్తాతల్లాగా చెప్పులు కుట్టుకుని పని చేసుకుంటూ బతుకు" అంటూ తనపై వ్యాఖ్యలు చేశారని తపస్ డే, మనిష్ సహానీ, రాహుల్ పాటిల్‌పై శరణ్ ఫిర్యాదు చేశారు. అంతేకాదు.. తన కుమారుడి విషయంలో ఎయిర్‌లైన్స్ వాళ్లు దారుణంగా వ్యవహరించారని.. ఈ విషయాన్ని ఇండిగో ఎయిర్‌లైన్స్ ఎథిక్స్ కమిటీ, ఆఖరికి ఆ సంస్థ సీఈవో దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని అశోక్ మీడియా ముందు వాపోయారు. అంతేకాదు.. తన కొడుకు విధినిర్వహణలో సక్రమంగా ఉన్నప్పటికీ సెలవులు ఇవ్వకుండా, పైగా జీతాల్లో కోతలు పెట్టారని ఆరోపించారాయన. ఘటనపై బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు బెంగళూరు పోలీసులు. అయితే ఈ ఘటన జరిగింది గురుగ్రామ్(హర్యానా)లోని కార్పొరేట్ ఆఫీస్ పరిధిలో. దీంతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బెంగళూరు పోలీసులు.. గురుగ్రామ్‌లోని డీఎల్ఎఫ్-1 పీఎస్‌కు కేసును బదిలీ చేశారు.

# ఇది డబుల్ పవర్



-మొదటిపేజీ తరువాయి

**అమరావతి**

డబుల్ ఇంజన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అన్నీ చేశామని చెప్పడం లేదని.. ఇంత సంక్షోభంలోనూ ఊహించినదాని కంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఈ పదవి తనకు కొత్త కాదని, నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యానని గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా సుపరిపాలనఅందించానన్నారు. పొలిటికల్ గవర్నెన్స్.. అంటే రాజకీయ పాలనతోనే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇందు కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో కలిసి పనిచేయాలన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం వెలగపూడి సచివాలయం వద్ద 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మంత్రులందరితోపాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. ఏడాది పరిపాలన, సాధించిన ప్రగతిపై సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అసాధ్యమనుకున్న యోగా డేను సునాయాసంగా నిర్వహించిన స్ఫూర్తితో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామని, మనందరి ఉమ్మడి లక్ష్యం 2029 ఎన్నికలు, విజన్-2047 కావాలని పిలుపిచ్చారు. నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకెళ్లాలన్నారు. వినూత్నంగా ఆలోచిస్తేనే ఆశయాలు నెరవేరతాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 15 శాతం వృద్ధిరేటు సాధించాలని స్పష్టంచేశారు. ఓటు విభజన జరుగకూడదని తాను, పవన్ కల్యాణ్ చెప్పామని.. గెలుపు తమ కోసం కాదని, రాష్ట్ర భవిష్యత్ కోసమని పిలుపునిచ్చి టీడీపీ, జనసేన, బీజేపీ ముందుకెళ్లాయని వివరించారు. మూడు పార్టీలూ కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్యా రాలేదని చెప్పారు. దీనికి సహకరిస్తున్న ప్రధాని మోదీ, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పురందేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర సహకారం లేకుంటే ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితిలో ఉన్న రాష్ట్రాన్ని డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే గాడిన పెట్టగలిగామని తెలిపారు. 'నాకు సీఎం పదవి కొత్తకాదు. క్లిష్ట సమయాల్లో పరిస్థితులను చక్కదిద్దిన అనుభవం నాది. 1995లో సీఎం అయ్యేనాటికి ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నంగా ఉంది. జీతాలివ్వలేని పరిస్థితి ఉన్నా ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించాను. 2014లో రాష్ట్ర విభజన జరిగి కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేదు. బస్సులో ఉండి పాలన చేసి 13.5% వృద్ధి రేటు సాధించాం. మన ప్రయాణం ఎక్కడ ప్రారంభమైంది.. ఇప్పటి వరకు ఏం చేశాం. ఇంకా ఏం చేస్తామో సమీక్షించుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టాం' అని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్-2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇంకా ఏమన్నారంటే..

**ఎంత కష్టమైనా హామీల అమలు..**

కూటమి ప్రభుత్వంపై ఆశలు చాలా ఉన్నాయి. కానీ సర్కారుకు అనేక ఇబ్బందులు కూడా ఉన్నాయి. అయినా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఎన్డీయే పనిచేస్తోంది. ప్రజల ఆకాంక్షల నుంచి అభివృద్ధి దిశగా పయనిస్తున్నాం. సూపర్-6తో పాటు మరికొన్ని హామీలిచ్చాం. ఎంత కష్టమైనా అమలు చేస్తాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలి. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. 2022-23 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే 4 సంతకాలు పెట్టాం. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. 203 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్ల సాయం చేసింది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించింది. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకూ ఇస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. వచ్చే నాలుగేళ్లలో ప్రతి ఒక్కరికీ ఇంటి జాగా.. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల స్థలం కేటాయిస్తాం. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళన్నాడు. సమాజం అండతో పైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలి. ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి.

**ఆ ఐదేళ్లు అణగదొక్కడమే..**

గత ఐదేళ్లలో రాష్ట్రంలో పాలన ఉందా అనే అనుమానాన్ని కలిగించారు. ఎక్కడ చూసినా వేధింపులు, అణగదొక్కే ధోరణులే. ఒక ప్రణాళిక లేకుండా వ్యవహరించారు. రూ.10 లక్షల కోట్లు అప్పుచేశారు. అన్ని వ్యవస్థలనూ కుదేలు చేసి వెళ్లిపోయారు. ఒక్క మైనింగ్ శాఖలోనే రూ.10 వేల కోట్ల ఆదాయం పోయింది. ఒప్పందం చేసుకున్న సోలార్ విద్యుత్‌ను వాడకపోవడంతో రూ.9వేల కోట్లు అప్పనంగా చెల్లించాల్సి వచ్చింది. పట్టుదలతో మనల్ని ఎనుకున్న ప్రజలకు న్యాయం చేయాలన్న ఒకే ఒక లక్ష్యంతో పనిచేస్తున్నాను. నియోజకవర్గాలకు పెట్టుబడులు తీసుకొచ్చే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలి. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు పెట్టిన ఘనత పవన్ కల్యాణ్‌కు దక్కుతుంది. అన్ని స్కూళ్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లు పెట్టిన ఘనత లోకేశ్‌కు లబిస్తుంది.

**12.20 శాతం వృద్ధిరేటు సాధించాం...**

కష్టాలు వెంటాడుతున్నా 12.2 శాతం వృద్ధిరేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటి వరకు 31 పారిశ్రామిక పాలసీలను తీసుకొచ్చాం. కొత్తగా రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. ప్రతి నియోజకవర్గంలో కనీసం 100 పడకల ఆస్పత్రుల నిర్మాణానికి ఎమ్మెల్యేలు చొరవ చూపాలి. ప్రభుత్వ నిర్ణయాలను యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి.

**గంజాయి అమ్మితే కఠిన చర్యలు...**

వైసీపీ హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేమొచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. ఎవరైనా సరే గంజాయి ఇప్పించినా, గంజాయి సేవించినా అదే వారికి చివరి రోజు అవుతుంది. లా అండ్ ఆర్డర్ అదుపులో ఉండాలి. ఆడబిడ్డలకు రక్షణ ఉండితీరాలి. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలనుకుంటే కుదరదు.

**అసాధ్యమన్నారు..**

విశాఖలో అంతర్జాతీయ యోగా డేను 5 లక్షల మందితో నిర్వహించాలనుకున్నప్పుడు మొదట్లో అసాధ్యమన్నారు. కలెక్టర్ కూడా వందల మందితో ముగిద్దామని చెప్పారు. కానీ మంచి ప్రణాళికతో అదే కలెక్టర్ 3 లక్షల మందితో విజయ వంతంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తమ శక్తిని తక్కువ అంచనా వేస్తారు. అందరూ ఆంజనేయస్వామి లాంటి వారే. వారి శక్తి నాకు తెలుసు. ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుంటే మన పనులు కూడా ఆ దిశగా ఉంటాయి.

**మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తాం**

ప్రపంచంలో ఎక్కడా సక్సెస్ కాని మూడు రాజధానుల సిద్ధాంతాన్ని తెచ్చి.. పోయిన ఐదేళ్లూ మూడు ముక్కలాట ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. అలాంటి రాజధానిని తిరిగి గాడిలో పెట్టాం. అధికారంలోకి వచ్చిన 3,4 నెలల్లోనే రూ.15 వేల కోట్లు తెచ్చి పట్టాలెక్కించాం. మొన్న మే 2వ తేదీన ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన కీలకమైన మౌలిక సదుపాయాలను మరో మూడేళ్లలో పూర్తి చేస్తాం. మూడేళ్ల తర్వాత మళ్లీ మీరే వచ్చి ప్రారంభించాల్సి ఉంటుందని ఆ రోజునే ప్రధానికి చెప్పాను. అనుకున్నట్లుగానే మూడేళ్లలో పూర్తి చేస్తాం. రాజధాని స్వయంపోషక ప్రాజెక్టు. 28 వేల మంది రైతులు 34 వేల ఎకారాల భూమిని భూ సమీకరణలో ఇచ్చారు. వారికి డెవలప్‌చేసిన ప్లాట్లు తిరిగి ఇచ్చాం. ప్రభుత్వ అవసరాలు, రైతులకు ఇచ్చిన భూములు పోగా మిగిలిన ల్యాండ్ బ్యాంకుతో ఆర్థిక సమతుల్యత సాధించవచ్చు. రాజధాని అభివృద్ధి జరిగాక మిగిలిన భూమిని అమ్మి, దాంతో నిధులు తిరిగి బ్యాలెన్స్ చేసుకోవచ్చు. తద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**బనకచర్లతో ఇబ్బందేమీ లేదు...**

గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలూ వాడుకోవచ్చని సీఎం తెలిపారు. ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయని, 2 రాష్ట్రాలు ఎంతగా వాడుకున్నా.. 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలవన్నారు. 'పోలవరం-బనకచర్ల అనుసంధానంతో ఎవరికీ ఇబ్బంది ఉండదు. గోదావరి జలాల వినియోగంతో 2రాష్ట్రాలు బాగుపడతాయి. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఏపీకి నీటి సమస్య తీరుతుంది. దక్షిణ భారతంలో నీటి సౌలభ్యం అధికంగా ఉన్న రాష్ట్రం ఏపీయే. నదులను అనుసంధానిస్తే సుభిక్షంగా ఉంటుంది. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేసింది' అని ఆక్షేపించారు.

**స్వర్ణాంధ్ర 2047కి సై**

స్వర్ణాంధ్ర 2047 అమలు కోసం యంత్రాంగం సిద్ధం చేశాం. ఏపీలో ప్రస్తుత తలసరి ఆదాయం రూ.2.6 లక్షలు ఉంది. 2047 నాటికి రూ.55 లక్షలు కావాలి. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల జీఎస్డీపీ తగ్గింది. ఒకసారి జీఎస్డీపీ పెరిగితే నిరంతరం రెవెన్యూ పెరుగుతుంది. 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్డీపీ బాగా పెరగాలి. ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో జనాభా బాగా పెరుగుతోంది. మిగతా రాష్ట్రాల్లో పెరుగడం లేదు. పిల్లలను భారంగా భావించకూడదు. వాళ్లను ఆస్తిగా పరిగణించాలి. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 503 సేవలు అందిస్తున్నాం. త్వరలోనే 703కి పెంచుతాం. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు. స్మార్ట్ వర్క్. ఈ ఏడాది చేసిన పనులను మరో నాలుగేళ్లు కొనసాగిద్దాం. మనిషికి తనకున్న శక్తి సామర్థ్యాలపై అనుమానముంటుంది. కానీ తెలివితేటలు ఆచరణలో పెడితే అద్భుతాలు జరుగుతాయి. రూ.28 వేల కోట్లకు పైగా పాత బకాయిలు చెల్లించాం. దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలు ఉద్యోగులకు చెల్లించాం. ఇరిగేషన్ బిల్లులు, కేంద్ర పథకాల బిల్లులు చెల్లించాం. ఆర్థిక ఇబ్బందులున్నా పెండింగ్ కేంద్ర పథకాలను ప్రారంభించాం. ఎన్ని మార్గాలుంటే అన్నీ మార్గాలనూ అవలంబిస్తున్నాం. ఇన్ని చేశాం కాబట్టే ఒక్క సంవత్సరంలోనే రికవరీ దశకు వచ్చాం. అన్ని రాష్ట్రాల కంటే మెరుగైన లిక్కర్ పాలసీ తెచ్చాం. భ్రష్టు పట్టిన ఇసుక విధానం స్థానంలో పేదలకు ఇసుక ఉచితంగా అందేలా చేస్తున్నాం. వైసీపీ వాళ్లు తారుమారు చేసిన ల్యాండ్ రికార్డులన్నీ సరిచేయాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్లో సగానికిపైగా వాటికి సంబంధించే ఉంటున్నాయి. ఇంకో ఏడాదిపాటు అధికారులు పట్టుదలగా పనిచేసి వాటిని ప్యూరిఫై చేసి ఆన్‌లైన్ రికార్డులు తయారు చేయాలి. లిక్కర్ షాపుల్లో గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. రైతులకు అన్నదాతా సుఖీభవ ఇవ్వడానికి క్యాలెండర్ సిద్ధం చేసుకున్నాం. మత్స్యకార భరోసా ఇప్పటికే ఇచ్చాం. రూఫ్‌టాప్ సోలార్ కింద 20 లక్షల కనెక్షన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆదరణ కింద బీసీలు, ఎస్సీలకు 50 యూనిట్లు పవర్‌లూమ్స్‌కు, 200 యూనిట్లు చేనేతలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. చేనేతపై జీఎస్టీ రద్దు చేశాం. విజయవాడ, విశాఖపట్నం మెట్రోలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా.. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం అన్నారు.

# గెలిచింది ప్రజలు



-మొదటిపేజీ తరువాయి

గత ఐదేళ్లు విధ్వంస పాలన చూశాం. 10 లక్షల కోట్లు అప్పు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అప్పులప్రదేశ్‌గా మార్చేశారు. ఒక్క కొత్త కంపెనీ తీసుకురాలేదు. ఉన్న కంపెనీలను తరిమేశారు. దేశంలో ఎక్కడైనా పెట్టుబడులు పెడతాం.. ఏపీలో మాత్రం పెట్టబోమని ఒక పెద్ద కంపెనీ అధినేత ప్రకటించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వైసీపీ పాలనలో ఒక్క రోడ్డు వేయలేదు. విశాఖపట్నంలో రూ. 700 కోట్లతో రాయల్ ప్యాలెస్ కట్టుకున్నారే తప్ప రైల్వే జోన్, విశాఖఉక్కు గురించి పట్టించుకోలేదు. గడిచిన ఐదేళ్లు అరాచకపాలన సాగింది. దళిత బిడ్డల్ని చంపి డోర్ డెలివరీ చేశారు. మాస్కు అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ను వేటాడి, వెంటాడి చంపేశారు.

**ప్రజలకు ప్రశాంతత వచ్చింది**

సుపరిపాలనలో మనం తొలి అడుగు వేశాం. ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వారు ప్రజాప్రభుత్వం ఏడాదిలో ఏం సాధించింది అని అడుగుతున్నారు. నేను వారికి సూటిగా సమాధానం చెబుతున్నా.. ప్రజాప్రభుత్వం వచ్చాక ప్రజలకు ప్రశాంతత వచ్చింది. అన్ని సమస్యలను పరిష్కరించేశాం అని చెప్పడం లేదు. ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది.

**పేదరికం లేని సమాజమే లక్ష్యం**

పేదరికం లేని సమాజం చూడాలనేది చంద్రబాబు లక్ష్యం. అందుకే పీ4 విధానం తీసుకొచ్చారు. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వడమే పీ4 ఉద్దేశం. పవనన్న ఆధ్వర్యంలో పంచాయతీలకు స్వాతంత్ర్యం వచ్చింది. పంచాయతీలకు రూ. వెయ్యి కోట్లు నిధులు విడుదల చేశాం. రైతుల నుంచి 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం. అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజాప్రభుత్వం అజెండా. కేవలం ఏడాదిలోనే 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి 8.5 లక్షల మందికి ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నాం. రాయలసీమ మను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, రెన్యువబుల్ ఎనర్జీ, హార్టీకల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం.

**డబుల్ స్పీడ్‌తో**

**అమరావతి**

డబుల్ ఇంజిన్ సర్కార్ మన పవర్. రాష్ట్రం అడిగిన ప్రతి కోరిక ప్రధాని మోదీ తీరుస్తున్నారు. గత ప్రభుత్వం నాశనం చేయాలనుకున్న అమరావతిని డబుల్ స్పీడ్‌తో పట్టాలెక్కించాం. రూ. 60 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించాం. రాజధానికి 15 వేల కోట్లు, పోలవరానికి 12 వేల కోట్లు ఇవ్వడంతో పాటు విశాఖస్టీల్ ప్లాంట్‌కు 11,500 కోట్లు సాయం అందించారు. ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌ల అభివృద్ధికి 5వేల కోట్లు ప్రకటించారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు సహకరించారు. కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుకు సహకరిస్తున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయి.

**విద్యాశాఖలో సంస్కరణలు**

విద్యాశాఖ మంత్రిగా నా శాఖలో సంస్కరణలు తెస్తున్నా. రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థ ఉండాలనేది ప్రజాప్రభుత్వం లక్ష్యం. గత పాలనలో యూనిఫారం దగ్గర నుంచి చిక్కీ వరకూ ఫొటోలు, రంగుల పిచ్చి మీరంతా చూశారు. మేం ఎలాంటి ఫొటోలు, రంగులు లేకుండానే అవన్నీ ఇస్తున్నాం. వైసీపీ వారు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 6,500 కోట్లు పెట్టి పోయారు. బకాయిలన్నీ క్రమపద్ధతిలో తీరుస్తున్నాం. కేజీ నుంచి పీజీ వరకు కరికులం మారుస్తున్నాం. బ్యాగ్ బరువు తగ్గించేలా పుస్తకాలు సిద్ధం చేశాం. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు చాగంటి కోటేశ్వరరావుని సలహాదారుగా నియమించాం. ఆయన నైతిక విలువలపై చక్కటి వీడియోలు, పుస్తకాలు సిద్ధం చేశారు. మహిళల్ని గౌరవించాలి అని విద్యార్థి దశ నుంచే నేర్పిస్తున్నాం.

**ప్రభుత్వ ఉద్యోగులకు హ్యాట్సాఫ్**

ఉద్యోగులు ప్రభుత్వానికి గుండె వంటివారు. సీఎస్ నుంచి చిన్న ఉద్యోగి వరకు ఏడాది కాలంగా కష్టపడి పనిచేశారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ హ్యాట్సాఫ్. ముఖ్యంగా నా టీచర్లు పూర్తిస్థాయిలో నాకు సహకారం అందించారు. అనేక హామీలను ఇచ్చి ఉద్యోగులను గత ప్రభుత్వం మోసం చేసింది. ఇప్పుడు ఏదైనా సమస్య వస్తే కూర్చొని మాట్లాడుకుంటున్నాం. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం. ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగుల సహకారం ఎంతో అవసరం. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గరవ్వాలి. అనేక సమస్యలతో వారు మీ దగ్గరకు వస్తారు. వారిని అప్యాయంగా పలకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి.

# పిచ్చి వేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం

-మొదటిపేజీ తరువాయి





అమరావతి

'మాది మంచి ప్రభుత్వం.. మెతక ప్రభుత్వం కాదు. దార్శనికుడైన సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సమర్థ ప్రభుత్వం.. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం గుర్తుపెట్టుకోండి' అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం నిర్వహించిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఇది ఈ సభకు సందర్భం కాకపోయినా చెబుతున్నాను. మేం దెబ్బలు తిని వచ్చాం. ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా పిచ్చిపిచ్చి వేషాలు వేస్తే ఏ మాత్రం ఉపేక్షించం. రాజ్యాంగ వ్యతిరేక, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారిపై వెంటనే న్యాయపరిధిలో, చట్టపరంగా చర్యలు తీసుకోవాలి' అని అధికారులకు సూచించారు. పోలీసు అధికారులు మమ్మల్ని నిలువరిస్తే వెంటాడతామని, విదేశాల్లో ఉన్నా వెంటాడతామని బెదిరిస్తూ జగన్ అండ్ కో ప్రకటనలు చేస్తున్న ప్రకటనలపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇలాంటి అసాంఘిక చర్యలను ఏ మాత్రం సహించబోమని తేల్చిచెప్పారు. 'గొంతుకలు కోస్తాం, కుత్తుకలు కోస్తామని బెదిరిస్తే భయపడేవాళ్లం కాదు. మీలాంటి వారిని ఎదుర్కొనే ఇక్కడికి వరకూ వచ్చాం. ఇలాంటి పిచ్చి, పనికిమాలిన బెదిరింపులు చేయొద్దు.. తాటాకుల చప్పుళ్లకు ఇక్కడెవరూ భయపడరు. సంస్కారం, గౌరవం ఉంది కాబట్టే పద్ధతిగా మాట్లాడుతున్నాం. ముఖ్యంగా శాంతిభద్రతలకు ఏ విధమైన ఇబ్బందులు కలిగించినా ఊరుకునే ప్రసక్తి లేదు. మళ్లీ ఆ ప్రభుత్వమే వస్తుందని అధికారుల్లో చాలా మందికి ఒక ఆలోచన ఉండవచ్చు. కానీ ఆ ప్రభుత్వం రాదు.. రావట్లేదు.. మీకు నేను కాన్ఫిడెన్స్ ఇస్తున్నాను' అని పేర్కొన్నారు. పవన్ ఇంకా ఏమన్నారంటే..

**కూటమి రాకపోతే..**: 2019లో ప్రభుత్వం మారగానే నిర్మాణాత్మక వ్యవస్థ స్థానంలో విధ్వంస పాలన మొదలైంది. ఐదేళ్లు రౌడీ మూకలు, వారికి వంతపాడే అధికారులతో రాష్ట్రం విలవిల్లాడింది. కూటమి ప్రభుత్వం రాకపోతే రాష్ట్రం ఎలా ఉండి ఉండేదో మనందరం ఆలోచించాలి. నన్ను, చంద్రబాబు, లోకేశ్‌ను, ఎవరినైనా ఏదో నెపంతో జైలులో పెట్టాలన్న ఆలోచనలో ఉండేవారు. మా కుటుంబ సభ్యులను కూడా ఇబ్బంది పెట్టారు. వీటన్నింటి నేపథ్యంలోనే టీడీపీ బీజేపీ, జనసేన కూటమి ఏర్పాటైంది. ఏపీకి సుపరిపాలన అందించాలని, పరిపాలనలో జవాబుదారీతనంతో బాధ్యతతో ముందుకు వెళ్లాలని కలిసి ముందుకొచ్చాం. ప్రజలు గుర్తించి ఆదరించి అండగా నిలబడ్డారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర ప్రదేశ్‌దిశగా రాష్ట్రం అడుగులు వేస్తోంది. ఈ మార్పు తీసుకురావడానికి పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది. ఇప్పుడిప్పుడే చీకటి నుంచి వెలుగులోకి వస్తున్నాం. రాష్ట్ర ప్రజలకు మా తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ప్రజల రుణం తీర్చుకునేందుకు మోదీ మార్గనిర్దేశంలో, అనుభవం కలిగిన సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. విద్యా మంత్రి లోకేశ్ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయం. కొన్ని పథకాలకు డొక్కా సీతమ్మ, సర్వేపల్లి రాధాకృష్ణన్ పేర్లుపెట్టడం వ్యక్తిగతంగా నచ్చాయి. పథకాల అమలు సాధ్యమా అని ఎన్నికల ముందు చంద్రబాబును అడిగేవాడిని. ఆయన మాత్రం అభివృద్ధి చేస్తే సంక్షేమ పథకాలు అమలు చేయగలమని చెప్పారు.

## లోకేశ్ నెంబర్ 2

-మొదటిపేజీ తరువాయి

అవుతుందన్న అభిప్రాయం మరింత బలపడటంతో ఇప్పుడు లీడర్లు కూడా లోకేశ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇది పార్టీ పరంగా మాత్రమే. ఇక చంద్రబాబు కున్న రాజకీయ అనుభవం రాకపోయినా ఆయన వెంట నడుస్తూ వ్యూహాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.ప్రభుత్వంలో నెంబర్ 2 ఎవరంటే ఎవరైనా ఠక్కున నారా లోకేశ్ పేరు మాత్రమే చెబుతారు. పవన్ కల్యాణ్ నెంబర్ 3 అనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నారాలోకేశ్ పవన్ కల్యాణ్ కు సంబంధించిన శాఖల్లో వేలు పెట్టరు.కానీ, మిగిలిన అన్ని శాఖల విషయంలో మాత్రం లోకేశ్ ముద్ర ఉండేలా చూసుకుంటున్నారు. పాలనలో తన పట్టు నిరూపించుకోవడం కోసం లోకేశ్ టీం మన మిత్ర యాప్ ను తేవడమే కాకుండా ప్రజలకు ప్రభుత్వాన్నిచేరువ చేసేందుకు ప్రయత్నిస్తుంది. దాదాపు 150 రకాల సేవలు మన మిత్ర ద్వారా కేవలం వాట్సప్ ద్వారా పరిష్కరించడంలో లోకేశ్ టీం సక్సెస్ అయింది. ఇక తల్లికి వందనం నిధులు విడుదల చేయించి తన శాఖలోనూ తనకు తిరుగులేదని లోకేశ్ నిరూపించుకున్నారు. ఢిల్లీ లో పర్యటిస్తూ... చంద్రబాబు కూడా నారా లోకేశ్ కు మరింతగా పొలిటికల్ గ్రిప్ సంపాదించుకునేందుకు తరచూ ఢిల్లీ పర్యటనలకు పంపుతున్నారు.గతంలో చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై తరచూ ఢిల్లీ వెళ్లేవారు. కానీ ఈ మధ్య కాలంలో నారా లోకేశ్ తరచూ ఢిల్లీ వెళుతుండటం కూడా తన తర్వాత లోకేశ్ అని ఢిల్లీ పెద్దలకు కూడా చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లే కనిపిస్తుంది. ఢిల్లీకి వెళ్లిన నారా లోకేశ్ రెండు రోజుల పర్యటించి వివిధ కేంద్ర మంత్రులను కలసి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా కలిసి వచ్చారు. దీనికితోడు కాగ్నిజెంట్ ప్రతినిధులతో సమావేశమై విశాఖలో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పించగలిగారు. ప్రధాని నరేంద్ర మోదీ సయితం ప్రస్తుతం చంద్రబాబు, పవన్ పేర్లతో పాటు లోకేశ్ పేరు కూడా చెప్పడం, విమానాశ్రయంలో లోకేశ్ ను దగ్గరకు తీసుకోవడం చూస్తుంటే లోకేశ్ కు అధికార ముద్ర కూడా పడిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా

## 'ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీదే అధికారం'

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ప్రజల్లో ఇదే చర్చ జరుగుతోందన్నారు సజ్జల. చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం కావడమే కాదు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనమయ్యేలే చేశారని సజ్జల విమర్శించారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన 'పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సజ్జల మాట్లాడారు. 'వైఎస్సార్‌సీపీలో క్రియాశీలక విభాగంలో ఉన్న మీ అందరి పాత్ర చాలా కీలకమైంది, గతంలో మనకు అసెంబ్లీ ఎన్నికలకు మించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు, అందరూ సమిష్టిగా పనిచేయడం వల్ల అరుదైన విజయం సాధించాం, పంచాయతీరాజ్ విభాగంను బలోపేతం చేయాలని జగన్ గారు చెప్పారు, మీ విభాగం బలోపేతం అయినప్పుడే మనకు స్థానిక సంస్థల్లో బలంగా ఉండగలుగుతాం, ప్రజలకు, పార్టీకి ఉపయోగపడేలా మీ నాయకత్వం పటిష్టం కావాలి. ఇందులో భాగంగానే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాం. పంచాయతీ రాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు మీరంతా చొరవ తీసుకో వాలి. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే గ్రాస్ రూట్ లెవల్‌లో బలంగా ఉండాలి. కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు, కక్షసాధింపు చర్యలు, వేధింపులు, రెడ్‌బుక్ రాజ్యాంగం ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీ రికార్డు మెజార్టీలతో గెలుస్తుంది, ప్రజల్లో, పార్టీ క్యాడర్ లో ఇదే చర్చ జరుగుతోంది. చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలుచేయడం లేదు, లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనం అయింది, సామాన్యులు కూడా బలవుతున్నారు, గవర్నెన్స్ పూర్తిగా భ్రష్టుపట్టింది, మళ్ళీ గెలవలేమన్న భయంతో కూటమి నేతలు ఎవరి స్థాయిలో వారు అడ్డంగా దోచుకుంటున్నారు, ఈ ఏడాదిలో 1.67 లక్షల కోట్ల అప్పులు చేసింది కూటమి ప్రభుత్వం, అమరావతిలో 40 వేల ఎకరాలు చాలవన్నట్లు మరో 40 వేల ఎకరాల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోంది. మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరుతో దోపిడీ నేరుగా పదిశాతం కమిషన్ తీసుకుంటున్నారు, వేలకోట్లు దోచుకోవడం లక్ష్యం, ప్రజల ఆకాంక్షలు, కోరికలతో సంబంధం లేకుండా పాలన సాగుతోంది, కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలుపై ప్రజలే నిలదీసేలా మన కార్యాచరణ ఉండాలి, అందుకు ప్రజలను అప్రమత్తం చేద్దాం. ప్రజలను చైతన్యం చేయడానికి అవసరమైన కార్యక్రమాలు మనం నిరంతరం చేయాలి, క్షేత్రస్థాయి వరకు మనం బలోపేతం కావాలి, అందుకే వివిధ విభాగాలతో సమావేశాలు జరుపుతున్నాం, కమిటీలు అన్నీ పూర్తి చేయాలి, మన కమిటీలు అన్నీ పూర్తయితే వైఎస్సార్‌సీపీ క్రియాశీలక సైన్యంగా 18 లక్షల మంది సిద్దమవుతారు. టెక్నాలజీని ఉపయోగించుకుని మన వాయిస్ బలంగా ప్రజల్లోకి తీసుకెళదాం. మన శక్తిసామర్థ్యా లు జగన్‌ను మరోసారి సీఎంగా చేసుకునేందుకు, పార్టీని బలోపేతం చేసుకునేందుకు వినియోగిద్దాం' అని సజ్జల సూచించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం..

RNI No : APTEL/2020/15985
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మండల సచివాలయాల "సర్వేయర్ల" "హేతుబద్ధీకరణ" పారదర్శకంగా నిర్వహించాలి

## తహసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతోనిరసన. వినతి పత్రం అందజేత

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూన్ 23

ఎంతో శ్రమతో ఒత్తిడితో పనిచేస్తూ విధులను నిర్వహిస్తున్న మండలసచివాలయాల సర్వేయర్ల సమస్యలు హేతుబద్ధీకరణ పారదర్శకంగా జరగాలని సచివాలయాల సర్వేయర్లు డిమాండ్ చేశారు జిల్లా సర్వేయర్ల సంఘం పిలుపుమేరకుసోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్వేయర్ల సంఘం ప్రతినిధులు పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు . ప్రభుత్వం తలపెట్టిన "హేతుబద్ధీకరణ"తో దాదాపు 4 7 2 2 మంది సచివాలయ సర్వేయర్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా జరగాలన్న అభిప్రాయాన్ని వారు వెలిబుచ్చారు. గ్రేడ్ 2 గా పదోన్నతి మారినప్పటికీ వేతనాల పరిస్థితి ఏమాత్రం మార్పు లేదన్నారు. బదిలీలు సొంత మండలం నిబంధనను మార్చాలన్నారు. దూరప్రాంతాలకు బదిలీ చేస్తే ఇచ్చిన జీతాలు సరిపోక ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతారని వారు పేర్కొన్నారు పనిచేస్తున్న మండలాలలో వీలైనంతవరకు సీనియారిటీని బట్టి బదిలీలు జరపాలన్నారు. రెవిన్యూ విలేజ్ విస్తీర్ణం మేరకు హేతుబద్ధీకరణ జరపాలని. కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరగాలని మహిళా ఉద్యోగులను ఇతర శాఖలకు పంపే విధంగా వారి సమ్మతితో బదిలీలు నిష్పక్షపాతంగా జరగాలన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల తహసిల్దార్ బి



పద్మావతికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల సర్వేయర్ల సంఘ అధ్యక్షులు టీ కార్తీక్ కార్యదర్శి ఎస్ చైతన్య సర్వేర్ షేక్ నయాజ్ మండల సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు

## విజయ డెయిరి ఉద్యోగుల వయోపరిమతి పెంపు - చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి.



నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 23

నెల్లూరు విజయ డెయిరిలో పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగ వయోపరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచుతూ విజయ డెయిరి పాలకమండలి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ మేరకు సోమవారం వెంకటేశ్వరపురంలోని విజయ డెయిరి కార్యాలయంలో డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన డెయిరి పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డెయిరిలో పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగ వయోపరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు పెంచుతూ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తీసుకున్న నిర్ణయానికి పాలకమండలి సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఉద్యోగ వయోపరిమితిని 60 సంవత్సరాల వరకు పెంచుతూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన డెయిరి చైర్మన్, బోర్డు సభ్యులకు డెయిరి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసీ హర్షం వ్యక్తం చేశారు.

## కనిగిరిలో నీటి ఎద్దడి రానివ్వం

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణసాగరం జూన్ 23



కనిగిరి ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.సోమవారం కనిగిరి పట్టణంలోని 8వ వార్డులో ట్యాంకర్ల ద్వారా కొనసాగుతున్న నీటి సరఫరాను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించ్చారు.ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.పట్టణంలో ఎక్కడైనా నీటి ఎద్దడి వచ్చినట్లయితే వెంటనే సచివాలయం సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, వర్ధంతి



### పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని 11 మొక్కలను నాటిన బిజెపి నాయకులు, ప్రతి గ్రామాలలో ఉన్న ఒక్కొక్క బిజెపి కార్యకర్త 11 మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు

స్వర్ణ సాగరం డోర్నకల్ జున్ 23

జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వర్ధంతి సందర్భంగా సోమవారం డోర్నకల్ మండలంలో బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుర్పించారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు గణేష్ నాయక్, మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ,భారతదేశనీకి చెందిన ఒక ప్రముఖ రాజకీయ న్యాయవాది, విద్యావేత్త, భారతీయ జనసంగ్ వ్యవస్థాపకుడు అన్నారు. స్వతంత్రం వచ్చిన అనంతరం మంత్రివర్గంలో పరిశ్రమల మరియు సరఫరా మంత్రిగా పనిచేశారని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హొదాని వ్యతిరేకించారని తెలిపారు. ఒకే దేశం,ఒకే పతాకం,ఒకే రాజ్యాంగం, అనే నినాదాన్ని ఇచ్చారని తెలిపారు. కలకత్తా విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సర్ గా పని చేశారన్నరు. 1953లో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో అరెస్ట్ అయిన తర్వాత ఆకస్మికంగా ఆయన మరణించారుని చెప్పారు. వారు దేశానికి ఎనలేని సేవలు అందించారన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ రాయల రాంబాబు,

లక్ష్మీ నారాయణ వ్యాస్ మైనార్టీ, మోర్చా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ఎస్ కే రహమాన్,మాజీ మండలాధ్యక్షులు బాసాని నాగేష్,కొడవండ్ల వెంకన్న, రామ్మూర్తి,మహేష్,ప్రధాన కార్యదర్శి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూ సమస్యలపై ఇచ్చిన హామీని అమలు చేయాలి-బడుగు వెంకటేశ్వర్లు

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 23

కనిగిరి రెవిన్యూ డివిజన్ పరిధిలోని హనుమంతునిపాడు మండలం హాజీపురం మిట్టపాలెం ఉమ్మడి రెవెన్యూ పరిధిలో స్థానికేతర్ల పేరుతో ఉన్నటువంటి 54 మందికి చెందిన 214 ఎకరాల బినామీ పట్టాలు రద్దుచేసి పేదలకు పంచుతామన్న హామీని అమలు చేయాలని కోరుతూ కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2005లో బినామీ పట్టాలు రద్దు కోరుతూ నాటి ఎమ్మార్వో ఆర్డీవోకు రద్దు ప్రపోజల్ ఫైల్ పెట్టిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికీ 17 సంవత్సరాల అవుతున్నప్పటికీ అధికారులు ఆ భూముల జోలికి పోకపోవడం కి గల కారణాన్ని ప్రశ్నించారు.2025 ఏప్రిల్ లో రెండు తప్పులుగా రెండు గ్రామాల నుండి ప్రజలు సుమారు 200 మంది అర్జీలతోటి హనుమంతునిపాడు మండల తాసిల్దార్ కార్యాల మీదట ధర్నా నిర్వహించగా ప్రతి అర్జీని పరిశీలించి లబ్ధిదారులను గుర్తిస్తామని ప్రభుత్వ భూ పంపిణీ సందర్భంగా పేదలకు భూ పంపిణీ చేపడతామన్న హామీ నేటికీ ఒక్క అడుగు ముందుకు వేయలేదు అన్నారు.పేదల అర్జీలను విచారించడానికి వస్తామన్న స్థానిక అధికారులు స్పందించటం లేదని తెలిపారు. ఇదే క్రమంలో పెద్ద చెర్లోపల్లి మండలం కోదండరాంపురం మెట్లవారిపల్లి గ్రామానికి చెందిన 22 మంది దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూములు కొనుగోలు చేసి పంపిణీ చేసినటువంటి భూమిని అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని వీటి పై కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయగా ఆర్డిఓ విచారణ చేర్పిస్తామన్న హామీ అమలు చేయలేదన్నారు పలుదపాలుగా ఆర్డీవో ను కలిసి సమస్య విన్నవిచ్చినప్పటికీ స్పందించకపోవడానికి ఈ సందర్భంగా వీరు నిరసించారు .రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ఆర్డీవోల చుట్టూ అధికారులు చుట్టూ అర్జీదారులు కాళ్లు అరిగేలాగా తిరుగుతున్న నెలల తరబడి సంవత్సరాల తరబడి సమస్యలు పరిష్కారం చేయ కుండా పెండింగ్ పెట్టడాన్ని తప్పు పట్టినారు భూస్వాములకు పెత్తందారులకు దళారులకు అవినీతి రాజకీయ నాయకులకు ప్రాధాన్యత పెరుగుతుంది తప్ప వీరి చెప్పే సమస్యలకు కోసం అధికారులు పనిచేస్తున్నారు తప్ప సామాన్య మానవుడు అర్జీ ఇస్తే స్పందించడం లేదన్నారు రెవిన్యూలో అవినీతి పెరిగిందని మీ అవినీతి కారణంగా నిరుపేదలకు న్యాయం జరగటం లేదన్నారు.సామాన్య మానవుడు సమస్యపై స్పందించే విధంగా అధికార యంత్రాంగం ఉండాలని ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రెండు సమస్యలపై తక్షణమే ఆర్డీవో గారు స్వయంగా ప్రత్యక్ష పరిశీలన చేసి పేదలకు న్యాయం చేయకుంటే ఆర్డీవో కార్యాలయం ఎదుట బయట ఇప్పు కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సొరకాయల ఏసేపు మల్లెల ఇజ్రాయిల్ జి బాలయ్య గురుస్వామి పోతురాజు తోపాటు మూడు గ్రామాలకు భూ పోరాట గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం నిర్వహించాలి ఎంపీడీవోకువినతిపత్రం అందజేసిన జనసేన పార్టీ



మనుబోలు స్వర్ణ సాగరం జూన్ 23

సర్వేపల్లినియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని మనుబోలు మండలంలో ఎంపీడీవో కు సోమవారం పారిశుద్ధ్యం సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది . దీంతోపాటు నూతనంగా వచ్చిన ఎమ్మార్వో ను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిగత వైసిపి పాలనలో పంచాయతీలలో అధ్వానంగా కాలవలను నిర్మించి మురుగునీరు పోయేందుకు వసతి లేకుండా కాలువల్లో నిలిచిపోయి ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు అంటురోగాలతోఅల్లాడిపోయే పరిస్థితి కాబట్టి కూటమిలో భాగంగా పంచాయతీ కాలువలు అన్ని కూడా క్లీన్ చేసి వారానికి ఒకసారి బ్లీచింగ్ కొట్టించాలని మండల కార్యాలయం నందు ఎంపీడీవో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించి త్వరితగతిన పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తామని చెప్పడం జరిగింది కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగం ద్వారా పూర్తిస్థాయిలో ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా పనులు చేపించడం జరుగుతుంది ఇదే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం.లిఈ కార్యక్రమంలో AMC డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు వెంకటాచల మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, మండల నాయకులు గండు ఆనంద్, కంటే సుధాకర్, శరత్ బాబు, నరసింహులు, నవీన్ ఇంద్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు

## విద్యతోనే సాధికారత సాధ్యం



### డోర్నకల్ హై స్కూల్ సదస్సులో వక్తల సందేశం

స్వర్ణ సాగరం డోర్నకల్ జూన్ 23

విద్య ద్వారా వచ్చిన విజ్ఞానం తో వ్యక్తి, సమాజం అభివృద్ధి సాధించవచ్చునని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నాగావాణి తెలిపారు. స్థానిక పీఎంశ్రీ జెడ్పీ స్కూల్లో జరిగిన సెమినార్ లో ఆమె ముఖ్య అతిధి గా పాల్గొని మాట్టాడారు. బాలికలు పిన్న వయస్సులోనే పెళ్లి చేసుకోవద్దని దాని వల్ల ఆరోగ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్తును కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్ఐ గడ్డం ఉమ బాలికా రక్షణ కోసం వచ్చిన పోక్సో చట్టం గురించి వివరించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు మాదక ద్రవ్యాల వినియోగం వాటి ప్రమాదం గురించి వివరించారు. సీడబ్ల్యూసీ జిల్లా సభ్యులు డేవిడ్,ప్రధానోపాధ్యాయులు నరసింహా రావు సందేశమిచ్చారు. టీచర్లు కలపాల అనిత, రవికుమార్ లు మొక్కలు నాటించగా అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అప్పి రెడ్డి, శంకర్,రాం నాయక్, బిచ్చా, శ్రీనివాస్, సమిత, దమయంతి, శేషు కుమారి, వసంత రాణి, శ్రీలక్ష్మి, వెంకటేశ్వర్లు, సాహెబ్ అలీ, శంకరయ్య, సీతా రాములు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ ఏ మురళీమోహన్

ఐరాల , జూన్ 23 స్వర్ణ సాగరం



ఐరాల,ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షిస్తూ, పాలనలో మార్పులకు నాంది పలుకుతూ విజయవాడలో ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సోమవారం జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు నూతన ఊపు వచ్చిందన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, యువజన సాధికారత వంటి రంగాల్లో చూపిన చొరవ అనతికాలంలోనే ఫలితాలివ్వడం గర్వకారణం అని అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' దిశగా మనం ముందుకు సాగుతున్న విధానం భవిష్యత్తును ఆకారమిచ్చే విధంగా ఉంది,అని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రజల అవసరాలను నేరుగా గుర్తించి, వాటిపై వేగంగా స్పందించే పాలనా తీరును అభినందనీయం అని తెలిపారుమ ఇది కేవలం సుపరిపాలనకు తొలి అడుగు మాత్రమే కాదు. చంద్రబాబు దూరదృష్టి, నైపుణ్యం రాష్ట్రానికి అతి కీలకమైన మార్గదర్శకం" అని ఆయన పేర్కొన్నారు.

# వెండి ఎలుక వాహనం విరాళం





## వాహనం విలువ సుమారు ఏడు లక్షలు

కాణిపాకం జూన్ 23 స్వర్ణ సాగరం

వెండి ఎలుక వాహనం విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానమునకు వెండి ఎలుక వాహనం విరాళం సుమారు బరువు 7. కిలోలు, సుమారు విలువ 7,00,000 రూపాయలు, దాత పంకజ్ కుమార్ , వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్ వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాటు చేసి అనంతరం వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు ఉన్నారు.

# మామిడి రైతులకు ఫ్యాక్టరీ యజమానులు భోజనం నీటి సౌకర్యం కల్పించండి



పూతలపట్టు స్వర్ణసాగరం జూన్ 23

పూతలపట్టు మండలం ఎర్ర చెరువుపల్లి లో గల గ్లోబల్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం ఉదయం రైతుల ధర్నా చేశారు. పూతలపట్టు మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సోమశేఖర్ చౌదరి మాట్లాడుతూ గ్లోబల్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు కనీసం మంచినీటి, భోజనం, సౌకర్యం అందించలేదని తెలియజేశారు. సమాచారం అందుకున్న పూతలపట్టు తహసిల్దార్ రమేష్ బాబు ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని రైతులకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు అందజేయాలని గ్లోబల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి తెలియజేశారు

# వైభవంగా ప్రదోషకాల పూజ





కాణిపాకం జూన్ 23 స్వర్ణ సాగరం

వైభవంగా ప్రదోషకాల పూజ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయము నందు సోమవారం సాయంత్రం ప్రదోషకాల పూజ సందర్భంగా వైభవంగా స్వామివారి మూలవిరాట్ మరియు నందీశ్వరుడుకి ఏకకాలంలో ప్రత్యేక అభిషేకం, మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భక్తులు, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు విద్యను మరింత దూరం చేయకండి సారు





## మోడల్ స్కూల్ మాకొద్దు, మా ఊరు పాఠశాల మాకు ముద్దు

ఐరాల జూన్ 23 స్వర్ణసాగరం

ఐరాల మండలం మిట్టూరు పంచాయతీలో కుల్లంపల్లె గ్రామంలోని ఎంపీపీ స్కూల్ లో 3,4,5 తరగతుల విద్యార్థులను మోడల్ స్కూల్ పేరుతో పుత్రమద్దికి తరలించడాన్ని నిరసిస్తూ కుల్లంపల్లి, కామినాయనిపల్లి గ్రామస్తులు సోమవారం పాఠశాల ముందు నిరసన తెలిపారు. కుల్లంపల్లి గ్రామంలో 1942 సంవత్సరం నుంచి పాఠశాల నడుస్తోంది. ప్రస్తుతం పాఠశాలలో 23 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. కుల్లంపల్లి, కామినాయనపల్లి గ్రామాల్లో సుమారు 120 దళిత కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. పాఠశాలలో 96 శాతం దళిత పిల్లలే విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాల దూరమైతే దళిత పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదముంది. పుత్రమద్దికి సుమారు 3.5 కిలోమీటర్ల దూరం ఉంది. మధ్యలో ఒక చెరువు కట్ట ఉంది చెరువు నిండిన సమయంలో ఉధృతంగా మొరవ సాగుతుంది. ఆ సమయంలో రహదారిలో పిల్లల పాఠశాలకు వెళ్లడం చాలా ప్రమాదకరం. ఎస్ ఎం సి అనుమతి లేకుండా పుత్రమద్ది స్కూల్ లో కలిపారు. మోడల్ స్కూల్ మాకొద్దు మా ఊరు పాఠశాలే మాకు ముద్దు అని గ్రామస్తులు, తల్లిదండ్రులు పాఠశాల ముందు నిరసన తెలిపి, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం అందించారు.

# నాయక పోడు తెగకు న్యాయం చేయండి

## గోండులలో విలీనం వల్ల నష్టాలపై జాతీయ కమిషన్‌కు వినతి

స్వర్ణ సాగరం డోర్నకల్ జూన్ 23

ఆదివాసి నాయక పోడు సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని దిల్ కుశ అతిథి గృహంలో ఒక కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రైబల్ కమిషన్ జాతీయ కమిషన్ సభ్యులు జాటోట్ హుస్సేన్ నాయక్, జాతీయ కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య మాట్లాడుతూ నాయక పోడు తెగను గోండు తెగలో కలపడం వల్ల కలిగే నష్టాలపై రాష్ట్ర కమిటీ సభ్యులు జాతీయ కమిషన్‌కు వివరించారు.నాయక పోడులకు రాజకీయంగా, విద్య, ఉద్యోగ రంగాలలో, ఉపాధి అవకాశాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, నాయక పోడు సేవా సంఘం ప్రతి నిధులు తెలియజేశారు. తమ ప్రత్యేక గుర్తింపును కోల్పోవడం వల్ల ప్రభుత్వ పథకాలు, రిజర్వేషన్ల ప్రయోజనాలను పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వినతిపై జాతీయ కమిషన్ సానుకూలంగా స్పందించింది. నాయక పోడు తెగకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య (నెంబర్) ఇచ్చి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చింది. దీనికి సంబంధించి 45 రోజుల గడువు విధించారు.జాతీయ కమిషన్ ఇచ్చిన హామీతో నాయకపోడు తేగకు న్యాయం జరుగుతుందని ఆ సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు తత్ర భీమ్రావు, సంయుక్త కార్యదర్శి పూచి గోవర్ధన్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ద బ్బ శ్రీను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్వో నిర్లక్ష్యంతో తనకు చావే శరణ్యం అంటూ పెట్రోల్ పోసుకున్న మహిళ..!

### బుచ్చినాయుడు కండ్రిగ తహసిల్దార్ కార్యాలయం వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం..!


### వీఆర్వో తనకు నష్టపరిహారం కల్పించకుండా అడ్డుపడుతున్నాడని ఆరోపణ..!

### కలెక్టర్ తనకు న్యాయం చేయాలని మహిళా ఆక్రందన..!

బుచ్చినాయుడు కండ్రిగ స్వర్ణ సాగరం జూన్ 23:

కొత్తపాలెం గ్రామానికి చెందిన సరస్వతి అనే మహిళ తహసిల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. వీఆర్వో భాస్కర్ తనకు నష్టపరిహారం కల్పించకుండా అడ్డుపడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసింది. తనకు కలెక్టరే దిక్కు అంటూ తన భూమి ఎక్కడ ఉందో అధికారులు చూపించాలని ఆమె డిమాండ్ చేసింది. గతంలో ఏపిఐఐసి తన భూమిని కేటాయించడం జరిగిందని, తనకు రావాల్సిన నష్టపరిహారం నిమిత్తం రాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. గత 6 సంవత్సరాలుగా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్న తన గోడును పట్టించుకునే నాధుడు కరువైన్నారని ఆమె ఆరోపించింది. ఇక చేసేదేమీ లేక తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినానని ఆమె అన్నది. ఇదే విషయమై ఎమ్మార్వోని వివరణ కోరగా సదరు మహిళపై భూమికి సంబంధించి ఎటువంటి పత్రాలు లేవని కేవలం అనుభవం మాత్రమే ఉండడంతో ఆమెకు నష్టపరిహారం అందలేదన్నారు. వాటికి సంబంధించి విచారణ చేపట్టి తగు న్యాయం చేస్తామని తెలిపారు.





# రోడ్డు అభివృద్ధి పనులు రైతుల పాలిట శాపంగా మారింది

పెళ్ళకూరు స్వర్ణసాగరం జూన్ 23.



71 వ నెంబర్ జాతీయ రహదారి రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా జీలపాటు గ్రామానికి చెందిన వ్యవసాయ కాలువను పూడ్చేయడంతో రైతుల పాలిట శాపం గా మారిందని గ్రామానికి చెందిన పలువురు అన్నదాతలు సోమవారం నీటిపారుదల శాఖ అధికారుల ముందు గోడు వెళ్ళబుచ్చారు. మండలంలోని జీలపాటూరు చెరువుకు సాగునీరు సరఫరా చేసే వ్యవసాయ కాలువను మార్గమధ్యలో వడ్డీ పాలెం గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా కొంతమేరకు పూర్తి వేశారు. దాంతో చెరువుకు సాగునీరు అందక గత మూడేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ రైతుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో నీటిపారుదల శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సాగునీటి సరఫరా కాలువను ఎన్ హెచ్ 71 రోడ్డు అభివృధిలో భాగంగా పూడ్చివేయడం జరిగినది. ఈ విషయమై కొందరు రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. దాంతో నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ బాబు, డి ఈ వీరాస్వామి రైతులతో చర్చించారు. రైతులకు ఎలాంటి సమస్య లేకుండా సంబంధిత కాంట్రాక్టర్ తో కలిసి కాలువను ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగినది. ఈకార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు అరూరు బాలాజి, సర్పంచ్ కంద మూడి శివకుమార్ రైతులు అరూరు రమణయ్య, ప్రకాశం రమణయ్య, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు ప్రసాద్ ముఖర్జి వర్ధంతి



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 23

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి ఐక్యభారత్ కు తీవ్ర ప్రతిబందకమని,"ఏక్ దేశ్ మే దో విధాన్,ది నిశాన్,దూ ప్రధాన్ నహీ చలేంగే,నహీ చలెంగే" అని నినదిస్తూ సమైక్య భారతి కోసం తన ప్రాణాలను అర్పించి విశిష్ట త్యాగ చరిత్ర శ్యాం ప్రసాద్ ముఖర్జీ సొంతం అని ఒక విద్యావేత్తగా, ఉద్యమకారుడుగా, పరిపాలకుడిగా,రాజకీయ నాయకుడిగా దేశానికి విశేష సేవలు అందించిన డాక్టర్ శామప్రసాద్ ముఖర్జీని స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నారాయణరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నవీన్,నియోజకవర్గ కో-కన్వీనర్ శ్రీనివాస్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మల్లెల గోమ్స్, సీనియర్ నాయకులు సుబ్రమణ్యం, మస్తానయ్య,అంబాల కిషోర్,అశోక్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం లో మామిడి రైతులు ధర్నాకు అనుమతి నిరాకరణ



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 23

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని మామిడి మార్కెట్ వద్ద మంగళవారం నేడు వైకాపా పార్టీ ఆధ్వర్యంలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ధర్నా కార్యక్రమమునకు అనుమతులు నిరకరించినట్లు పలమనేరు డిఎస్పి ప్రభాకర్ తెలిపారు

# రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గుంటగాని పేతురు



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 23

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యాలయం విజయవాడ నందు నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ శ్రీ కే.యస్. జవహర్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత రైతు ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీ సంక్షేమ సంఘం వ్యవస్థపక అధ్యక్షులు గుంటగాని పేతురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పుష్ప గుత్యంతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీలపై జరుగుతున్న దాడులు మరియు భూ అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా మరియు బాధితులకు న్యాయం చేయవలసిందిగా కోరారు.అనంతరం నూతన ఎస్సీ కమిషన్ చైర్మన్ కే యస్. జవహర్ మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం దళితుల అనుకూల ప్రభుత్వమని దళితులపై జరిగే ఎటువంటి దాడినైనా సహించమని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షిస్తామని,బాధితులకు అండగా ఉండి న్యాయ చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత రైతు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటగాని పేతురు, ప్రకాశం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జగన్నాథం మల్లికార్జున,మరియు ఇతర సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గిరిజన బాలిక ఐశ్వర్య (18) మృతి

సత్యవేడు స్వర్ణ సాగరం జూన్ 23





రోడ్డు ప్రమాదంలో పన్నూరు సబ్స్టేషన్ గిరిజన వాడకు చెందిన 18 ఏళ్ల గిరిజన బాలిక ఐశ్వర్య మృతి చెందింది. మృతురాలి బంధువులు చెప్పిన సమాచారం మేరకు మామిడి పంట కోయడానికి ట్రాక్టర్లో ప్రయాణిస్తుండగా అంబికాపురం-ఎంజి నగర్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మామిడి పంట కోతకు పదిమంది కూలీలతో కలిసి మృతురాలు ఐశ్వర్య ట్రాక్టర్ లో కూర్చుని ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చే టిప్పర్ వాహనం అతివేగంగా రావడంతో ప్రమాదాన్ని తప్పించడంలో డ్రైవర్ ట్రాక్టర్ను పక్కకు మళ్ళించడంతో ట్రాక్టర్ లో కూర్చున్న కూలీలు కింద పడడంతో ఐశ్వర్య కు బలంగా గాయపడ్డది. వెంటనే సత్యవేడు ప్రభుత్వ హాస్పిటల్ కు క్షతగాత్రురాలు ఐశ్వర్యను తరలించినప్పటికీ సమయం విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న సీపీఎం నాయకులు మెలుగు రమేష్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని మృతురాలు ఐశ్వర్య పార్థివ దేహాన్ని సందర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకుండా మామిడి కోత పనులకు కార్మికులను వాహనాలలో తరలిస్తూ గిరిజన బాలిక ఐశ్వర్య మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం మృతురాలు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.ఇప్పటికే ఎస్సై రామస్వామి ఈ ప్రమాదంపై విచారణ చేపడుతున్నారు.

# శాంతిపురం మండలంలో శరవేగంగా రోడ్డు పనులు పున.. ప్రారంభం



స్వర్ణ సాగరం శాంతిపురం న్యూస్

కుప్పం ముద్దుబిడ్డ నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి శాంతిపురం మండలంలోనికుప్పం పలమనేరు జాతీయ రహదారి పక్కన కడపల్లి పంచాయతీ లోని కదిరి ఓబనపల్లి నుండి బీర్ల కుప్పం మీదుగా తిమ్మరాజు పల్లి గ్రామం వరకు తారు రోడ్డు ప్రారంభమైనది 1.5%ఎఎం% కనీసం 30 లక్షల పనులకు శ్రీకారం చుట్టారు ఆ గ్రామాల ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాంతిపురం టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ నెంబర్ ఉదయ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ జనార్దన్ రెడ్డి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజు కెనమాకునపల్లి ఈ రమేష్ టిడిపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గజేంద్ర ఆధ్వర్యంలో బంగారుపాళ్యం నుండి వైసీపీ యువత పోరుకు భారీగా తరలివెళ్లిన యువకులు






బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 23

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం నుండి బంగారుపాళ్యం మండల వైకాపా యువత అధ్యక్షులు గజేంద్ర ఆధ్వర్యంలో 41 పంచాయతీ లోని యువకులు ద్విచక్ర వాహనాలతో బంగారుపాళ్యం మండల కేంద్రం లో నిరుద్యోగ భృతి చెల్లించాలని ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలతో చిత్తూరు కలెక్టరేట్ నందు జరుగు యువత పోరుకు భారీగా తరలి వెళ్ళిన యువకులు ఈ సందర్భంగా చిత్తూరు కలెక్టరేట్ ముందర మీడియా సమావేశం లో గజేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వేస్తామని మోసం చేసిందనిఎన్నికల సమయంలో చెప్పిన ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు లేకపోగా ఉన్న ఉద్యోగాలు పీకేశారనికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్స్ వ్యవస్థను తీసేశారనినిరుద్యోగులు పేదల ఇంటి వద్దకే నిత్యవసర సరుకులను పంపిణీ చేసే రేషన్ వాహనాలను రద్దు చేశారని నిరుద్యోగ యువతకు,విద్యా రంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదని రాష్ట్రంలో నారా లోకేష్ కు తప్ప నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం లేదనిసూపర్ సిక్స్ హామీలు అములు పరచగ పోగా వైసిపి హయాంలో అమలు జరిపిన సంక్షేమ కార్యక్రమాలు నిలిపివేశారనినీకు 15 వేలు, నీకు 15 వేలు లేవుతల్లికి వందనం కార్యక్రమానికి మంగళం పాడారని ఉచిత బస్సు కోసం మహిళలు ఎదురు చూస్తున్నారని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కూటమి పాలనలో రెడ్ బుక్ అక్రమ కేసులు తప్ప అభివృద్ధి లేదని చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై ఏడాది కాలంలోనే విపరీతమైన వ్యతిరేకత వచ్చిందని ఎన్నికలలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలుపరిచేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని అక్రమ కేసులకు ఎవరు %ష్ట%భయపడేది లేదని కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం చిత్తూరు జాయింట్ కలెక్టర్ విద్యాదరికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా శ్యాంబిప్రసాద్‌బిముఖర్జీ వర్ధంతి



శ్రీ రంగరాజపురం :స్వర్ణసాగరం: (జూన్ 23)

ఒకే రాజ్యాంగం ఒకే జెండా ఉండాలని భారత సమైక్య కోసం పోరాటం చేస్తూ ప్రాణాలను సైతం త్యాగం చేసిన జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా మండల అధ్యక్షులు జల్లా జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి రాజేంద్రన్ గారు పాల్గొని వారికి నివాళు లర్పించడం జరిగింది, ఈ కార్యక్రమం మండలంలోని 156 బూత్. సెగ్మెంట్లో ఈ కార్యక్రమం జరిగింది.మండల జనరల్ సెక్రెటరీ నాగరాజు , ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, యువ మోర్చ జిల్లాసెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి ,మండల సెక్రెటరీ రాధాకృష్ణశెట్టి ,మండల సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# పారిశ్రామిక ఏర్పాటుకు స్థల గుర్తింపులు తహసీల్దార్ బృందం



శ్రీ రంగరాజపురం : స్వర్ణ సాగరం: (జూన్ 23)

ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామ స్. ఆదివారం అధికారులతో పారిశ్రమ ఏర్పాటుకు తల పరిశీలన చేసిన సంఘటన విధితమే. సోమవారం ఎస్ఆర్ పురం తాహసిల్దార్ లోకనాథ పిళ్ళై , ఎస్ఆర్ పురం సర్వేర్ కృష్ణమూర్తి, గంగాధర నెల్లూరు మండల సర్వేలు సునీత , ,జయచంద్ర యుద్ధ ప్రాతిపదికన భూముల గుర్తించే పనిలో భూ సంబంధిత రికార్డులు స్కెచ్ లు పరిశీలించడంతో పాటు భూమిపై ఉన్న రైతులను పిలిపించి సమస్యలను వివరాల్లో సేకరించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పారిశ్రమ ఏర్పాటుకు భూసంధిత రైతులు సమంజసంగా ఉన్నారా లేదో క్షుణ్ణంగా నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా రైతుల పాల్గొన్నారు.

# నిరుద్యోగులను దగా చేసిన కూటమి ప్రభుత్వం- ఇంచార్జి దద్దాల










## నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా దగా చేసిందని ఒంగోలులో వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో జరిగిన "యువత పోరు " కార్యక్రమం లో పాల్గొన్న కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 23

మాజీ సీఎం,పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు,జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు,ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి పర్యవేక్షణలో ప్రకాశం జిల్లా యువత పోరు కార్యక్రమానికి విచ్చేసిన మాజీ శాసనసభ్యులు మార్కాపురం ఇంచార్జి అన్నా రాంబాబు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్,ఒంగోలు ఇంచార్జి చుండూరి రవి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవి రమణారెడ్డి కటారి శంకర్,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శ్రీకాంత్,జిల్లా మహిళా అధ్యక్షులు దుంపా రమణమ్మ మరియు ప్రకాశం జిల్లా అన్ని నియోజకవర్గాల నుండి విచ్చేసిన వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు,యువకులకు, వివిధ పదవులలో ఉన్నా అందరికీ ధన్యవాదములు తెలియజేశారు.అనంతరం కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారలోకి వచ్చి ఏడాది దాటినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవటాన్ని నిరసిస్తూ ప్రకాశం జిల్లా ఒంగోలు కేంద్రం లో "యువత పోరు " నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని గుర్తు చేశారు.

యువత కోసం ఏటా 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని లేదంటే తమ కాలర్ పట్టుకొవాలని నారా లోకేష్ పలు సమావేశాల్లో చెప్పారన్నారు.అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్కరికీ కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,కొత్తగా ఉద్యోగ ప్రకటన లేదని కూటమి ప్రభుత్వపై ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు.సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చామని, ఎవరైనా ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తే వారి నాలుక మడత పెడతామని సీఎం చంద్రబాబునాయుడు బెదిరింపులకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం ప్రజలను మోసచేయటం కాదా అని ప్రశ్నించారు.నిరుద్యోగులకు నెలకు రూ.3000/- ఇచ్చారా? 18 సంవత్సరాలు నిండిన మహిళకు రూ.1500/-,50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు పెన్షన్ రూ. 4000/-, అన్నదాత సుకీభవ ద్వారా రైతులకు రూ. 20000/- ఇచ్చారా అని కూటమి ప్రభుత్వాన్ని కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గట్టిగా ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం చెల్లు చీటీ పడే విధంగా రాబోయే మూడు సంవత్సరాలలో 2029 లో జగనన్న ను 2.%ా% లో ముఖ్యమంత్రి గా చూడటం ఖాయమని, ప్రతి ఒక్కరికీ మంచి జరుగుతుందని కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.

# ఎర్రమరెడ్డి పాలెం చెరువు ఆక్రమణను తొలగించిన రైతు సంఘం





**రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 23**

రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీకి చెందిన ఎర్రమరెడ్డి పాలెం గ్రామ లెక్క దాఖలా లో 141 సర్వే నెంబర్ లో సుమారు 50 ఎకరాలు చెరువు కలదు. దీనిలో మునక 10 ఎకరాల 58 సెంట్లు. ఈ మునక ప్రాంతంలో లక్ష్మీనగర్ కాలనీ వాసులు కొంతమంది కలిసి స్థలమాక్రమించి గుడి కట్టారు. అంతవరకు ఇరువురికి సమ్మతమే. గుడి పేరు చెప్పి కళ్యాణ మండపం కట్టడానికి లక్ష్మీ నగర్ కాలనీ చెందిన తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రమేష్ సి.ఆర్.ఎస్ లో పనిచేసే అంకయ్య గత ఆరు నెలలుగా క్రమంగా చెరువును పూడ్చుకుంటూ కొద్ది కొద్దిగా ఆక్రమించుకుంటూ సుమారు అర్థ ఎకరా చెరువు మునక స్థలమును ఆక్రమించేశారు. మట్టి తోలేటప్పుడు ఎర్రమరెడ్డి పాలెం గ్రామ రైతులు అడ్డుకున్న కూడా వాళ్లు లెక్క చేయలేదు. రాత్రుల్లోనే చెరువు పూడ్చేశారు. చెరువు ఆక్రమణ దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హేమలత అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చెరువులపై తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ఆక్రమిస్తుండడం గమనార్హం. ఇటువంటి చెరువు ఆక్రమణలు, కబ్జాలు ఎక్కడ జరిగిన కూడా రైతు సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మొన్నటికి మొన్న తిరుపతి రూరల్ కు చెందిన ఓటేరు చెరువును తెలుగుదేశం నాయకుడు ఆక్రమించిన విషయం అందరికీ తెలుసు చెరువుల్ని కాపాడకపోతే రేపు గ్రామస్తులకు త్రాగడానికి నీరు.. మానవాళికి ఆహారం అందించే రైతన్న బ్రతుకు దుర్భరమవుతుంది. నీరే జీవనాధారం అలాంటి నీరు కలిగి నిండు కుండలా ఉన్న చెరువుల్ని పూడ్చుకుంటూ వెళ్తే భవిష్యత్తులో జనం ఎవరు నివసించడం సాధ్యం కాదు. ఎర్రమరెడ్డి పాలెం గ్రామ చెరువు భూమిని మట్టితోలి పూడుస్తున్నారని రేణిగుంట మండల తాసిల్దార్, జిల్లా కలెక్టర్ స్పందన లో, ఇరిగేషన్ చుట్టూ తిరిగి ఎన్ని అర్జీలు పెట్టుకున్న ఫలితం శూన్యం. ఇటువంటి పరిస్థితుల్లో ఆక్రమణ దారులను అడ్డుకొని కంచెను, మట్టిని తొలగించడానికి రైతులు సిద్ధపడ్డారు అన్నారు. వారికి అండగా రైతు సంఘం ఉన్నదని చెరువులు కబ్జా చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ సిబ్బంది ఆక్రమణన్ని తొలగిస్తుంటే పోలీసుల్ని పంపించడం క్షమించరాని విషయమని ఆమె అన్నారు. ఎవరు వచ్చి చూసిన కంటికి కనిపించేది చెరువు ఆక్రమణ జరిగిందన్న విషయం అర్థమవుతుంది. రేణిగుంట మండల తాసిల్దార్ చంద్రశేఖర్ సంఘటన స్థలానికి వచ్చినా కూడా చెరువు ఆక్రమణ జరిగింది వాస్తవమే కానీ, ఇది నా పరిధిలో లేదని వెళ్ళిపోయారు. రేణిగుంట సి.ఐ వచ్చి ఒక్క రోజు సమయం ఇవ్వండి సర్వే చేయిస్తానని చెప్పారు. నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రేణిగుంట మండలంలో ఉండే చెరువులను, కాలువలను, అనాధీనం భూములను సర్వే చేసి, ఆక్రమణదారులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం కూటం ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మేమే ప్రజల కోసం రైతుల కోసం అండగా నిలబడి ఆక్రమణలు తొలగిస్తామని హెచ్చరించారు. ఈ ఒక్క చేరువే కాదు ఇంకా కుర్ర కాలువ, తూకివాకం చెరువులన్నీ కూడా రక్షిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్రమరెడ్డిపాలెం గ్రామ రైతుసంఘం నాయకులు జి. చంద్ర, డక్కా రమణ, పాలమాకుల సుధాకర్, ఎన్. రమణయ్య, పులిగోరు వెంకటస్వామి,ఎన్. రాధాకృష్ణ, పి. సుబ్రహ్మణ్యం, ఏ.కృష్ణ , కే. మోహన తదితరులు పాల్గొన్నారు.

# బ్రోకర్లును అడ్డుకొని రైతులకు న్యాయం చేయండి..?





## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డి రమేష్ బాబు డిమాండ్

**కార్వేటినగరం: ( శ్రీరంగరాజపురం) (జూన్ 23)**

బ్రోకర్లు తమ ఇష్టానుసారంగా అధికార పార్టీ అంటూ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని బురిడీ కొట్టించి సొమ్ము చేసుకొనే విధానాన్ని ఫ్యాక్టరీ యాజమాన్యం అడ్డుకొని, నిజమైన రైతులకు న్యాయం చేయాల్సి ఉందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డి రమేష్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం నియోజకవర్గంలోని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి కార్వేటి నగరం మండలం అన్నూరు గ్రామం వద్ద వెలిసిన ఏ బి సి ఫ్యాక్టరీ యాజమాన్యం తో నిజమైన పేదలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున న్యాయ పోరాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ వందలాది మంది రైతులు నిరీక్షిస్తూ వారు తీసుకొచ్చినటువంటి ట్రాక్టర్లు సరైన పద్ధతిలో అన్లోడ్ చేసుకోకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం కొందరు బ్రోకర్ల ద్వారా కుమ్ముక్కై, టోకెన్లను రూ! 1000 నుంచి 2000 రూపాయల వరకు కొనుగోలు చేసి, రైతులను పక్కనపెట్టి బ్రోకర్లు తీసుకొచ్చిన మామిడికాయల్ని అడ్డదారిలో తీసుకుంటూ ,నిజమైన రైతులకు అన్యాయం చేస్తున్నారు. పలువురు రైతులు వాపోతున్నారు .టోకెన్లను జారీ చేసినప్పటికీ వారిని పక్కనపెట్టి అక్రమ మార్గంలో ,టోకెన్లు డబ్బులకు కొనుగోలుచేసి, చాలామంది అడ్డదారిలో వచ్చి మామిడికాయల్ని సరఫరా చేయడం గమనించడం జరిగిందన్నారు .దీనిని కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తిగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో చిత్తూరు జిల్లా కలెక్టర్ వర్యులు చెప్పిన విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యం పాటించాలని, మరియు ప్రతి రైతుకు సక్రమ మార్గంలో టోకెన్లు ఇచ్చి క్రమ పద్ధతిలో వారు తీసుకొచ్చినటువంటి మామిడిని నిర్దిష్ట సమయంలో అన్లోడ్ చేసుకునే విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని హెచ్చరించడం జరిగినదన్నారు.ముందుగానే టోకెన్లు తీసుకొని వరుస సంఖ్యలలో వచ్చిన ప్రతి రైతు మామిడిని విధిగా తీసుకోవాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం, ఎట్టి పరిస్థితుల్లోనూ టోక న్లు ముందుగా జారీ చేసిన ట్రాక్టర్లను పక్కనపెట్టి అడ్డదారిలో వచ్చే దళారీల ట్రాక్టర్లను అనుమతించరాదని యాజమాన్యానికి హెచ్చరించడం జరిగిందని తెలిపారు.ఇక్కడి పరిస్థితులను చిత్తూరు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి కూడా మేము తీసుకువెళ్లి, ఇక్కడ నిజమైన మామిడి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున మేము కృషిచేస్తామని రైతులకు భరోసా కల్పిస్తూ, రైతు పక్షాన పోరాటం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన తెలిపారు.

# డిగ్రీ ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల ప్రభంజనం

**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**



P HARIKA(8.39) · P NARENDRA(8.27) · G TEJASWINI(8.18)

T MUNI KRANTHI(8.38) · S CHAITHANYA(8.11) · THENMOJI(7.92)

K PAVANI(9.22) · P HASEEFA(8.94) · K. LIKHITHA SRI(8.78)

J SINDU PRIYA(9.02) · CH NEELAVATHI(8.80) · E RAJESWARI(8.57)

ఎస్వీ యూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో ఆక్స్ ఫర్డ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పట్టణ, యూనివర్సిటీ స్థాయిలో అన్ని గ్రూపులలో అగ్రస్థానాలను కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు.బీఎస్సీ (హానర్స్) ఎం.ఎస్.సీఎస్ విభాగంలో గ్రూపులో బి.హారిక (8.39), పి.నరేంద్ర (8. 27), జి.తేజస్విని (8.18), ఎం.పి.సీఎస్ విభాగంలో టి.ముని క్రాంతి (8.38) ఎస్. చైతన్య (8.11) తెమోజీ (7.92) పాయింట్లతో యూనివర్సిటీ స్థాయిలో వరుసగా ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారన్నారు. బీఎస్సీ (బయోటెక్నాలజీ హానర్స్) గ్రూపు నందు కె.పావని (9.22) పి. ఆసిఫా (8.94) కే.లిఖిత శ్రీ (8.78), బీకాం (హానర్స్) గ్రూప్ నందు సింధు ప్రియా (9.02) సిహెచ్ నీలావతి (8.80), రాజేశ్వరి (8.57) పాయింట్లతో యూనివర్సిటీ స్థాయిలో ప్రధమ, ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారని తెలిపారు. డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మధుసూదన్ రెడ్డి అభినందించారు.

# భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం పోరాడిన పార్టీ సిపిఐ



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**

దున్నే వాడికి భూమికోసం ఇండ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాల కోసం – పోరాడింది పోరాడుతున్నది సిపిఐకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తున్నది సిపిఐ అని గోపి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ జిల్లా సమితి సభ్యులు రోడ్డ గోపి అధ్యక్షతన స్థానిక సిపిఐ పార్టీ ఆఫీస్ లో నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య హాజరయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం అనేక పోరాటాలను సిపిఐ పార్టీ సాధించిందని దున్నేవాడికి భూమికోసం అనేక భూపోరాటాలను చేసి పేదరైతాంగానికి భూములు పంచిన ఘనత సిపిఐ ది అని అలాగే ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాల కోసం అనేక భూ పోరాటాలు నిర్వహించి శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో భూ సమస్యలు ఇంటి సమస్యలు పరిష్కార దిశగా చేపట్టి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన కొనియాడారు భారత స్వాతంత్ర పోరాటంలో సంపూర్ణ స్వాతంత్రం నినాదంతో మొట్టమొదటి తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఘనత సిపిఐ ది అని అలాగే 100 సంవత్సరాలు శత జయంతి ఉత్సవాలను సిపిఐ నిర్వహించుకుంటూ ఉందని అందులో భాగంగా ప్రతి శాఖ నుండి జాతీయ కమిటీ వరకు మహాసభలు జరుపుకొని నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటూ రానున్న కాలంలో చేపట్టవలసిన పోరాట కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతోందని మహాసభల సందర్భంగా సిపిఐ 100 జండాలు తో ర్యాలీలు చేపట్టడం 100 చెట్లు నాటడం 100 కాగలాలతో ప్రదర్శన నిర్వహించడం లాంటి వినూత్న కార్యక్రమాలకు సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా పిలుపునివ్వడం జరిగిందని ఈ పిలుపును అన్ని శాఖ పరిధిలో అమలుపరుస్తున్నారని అన్ని ప్రాంతాల్లో జరుగుతోందని మనం కూడా అలాగే ప్రజల్ని భాగస్వాములు చేసి 100 చెట్లు నాటించే ప్రయత్నం చేయాలి అని వారు అన్నారుఈ కార్యక్రమంలో . జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు చారులత సభ్యులు శాఖా కార్యదర్శులు మునెమ్మ గంగమ్మ ముని రాజా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# కారును మెల్లగా నడపమన్నందుకు దళితులపై దాడి





## మెటాలియన్ పరిశ్రమ యాజమాన్య నిర్వాకం

**స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి**

కారును మెల్లగా నడపమన్నందుకు మెటాలియాన్ అలాయ్స్ ప్రైవేటు పరిశ్రమ ప్లాంట్ ఇన్చార్జి తన అనుచరులతో కలిసి దళితులపై దాడి చేశారు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటనపై బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం వెలంపాడు గ్రామానికి చెందిన దందోలు పరమేశ్వరయ్య కుమారుడు దందోలు శివకుమార్ (25) ఫోటోగ్రాఫర్ వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం వెంకటగిరి కి వెళ్లి ఫోటో షూట్ చేసి ద్విచక్ర వాహనంలో రాత్రి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో వాంపల్లి వద్ద మెటాలియాన్ అలాయ్స్ ప్రైవేటు పరిశ్రమ ప్లాంట్ ఇన్చార్జి జితేంద్ర కారును ప్రమాదకరంగా నడుపుకుంటూ వెళ్ళాడు. ఈ విషయంపై శివకుమార్, అతని తండ్రి పరమేశ్వరయ్య పరిశ్రమ వద్దకు వెళ్లి జితేంద్రను నిలదీశారు. కారును నెమ్మదిగా నడపొచ్చు కదా అంటూ సూచించారు. దీంతో కోపోద్రిక్తుడైన జితేంద్ర తన అనుచరులతో కలిసి శివ కుమార్, పరమేశ్వరయ్యలపై దాడికి దిగారు. ఈ దాడిలో శివకుమార్ కు బలమైన గాయాలయ్యాయి. గాయపడ్డ శివకుమార్ ను బంధువులు చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. అయితే శివ కుమార్, ఆయన తండ్రి పరమేశ్వరయ్యలే పరిశ్రమ సెక్యూరిటీ పాయింట్ అద్దాలు ధ్వంసం చేశారంటూ పరిశ్రమ యాజమాన్యం పోలీసులకు 100 ద్వారా ఫిర్యాదు చేయడం గమనార్హం.

లి జితేంద్రపై చర్యలు తీసుకోవాలి: సీఐటీయూ వెలంపాడు దళితులపై దాడి చేసిన జితేంద్ర, అతని అనుచరులపై అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివ కుమార్, పరమేశ్వరయ్యలను సోమవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్ లు పరామర్శించారు. ఉపాధి కల్పిస్తామని పరిశ్రమ పెట్టి, స్థానికులపైనే దాడి చేస్తారా అంటూ వండిపడ్డారు. సీసీ కెమెరాలను ఆఫ్ చేసి దాడి చేయడం కుట్రపూరితమన్నారు.

# కేంద్రమంత్రికి ముక్కంటి ప్రసాదాలు



**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి:**

కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడును సోమవారం టీడీపీ నాయకులు, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, టిడిపి యువ నేత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ విజయవాడలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రమంత్రిని ఘనగా సత్కరించి ముక్కంటి తీర్థప్రసాదాలను, జ్ఞాపికలను అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రితో చర్చించారు.

# విలేజ్ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించండి



**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**

మండలంలో పనిచేస్తున్న విలేజ్ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీవో సురేంద్రనాథ్ , డిప్యూటీ తాసిల్దారు జీవన్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్నహేతుబద్ధీకరణలో భాగంగా మిగులు సిబ్బంది అయిన 4722 మంది విలేజ్ సర్వేయర్ల భవిష్యత్తు పై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు . గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 గా హెూదా మార్చినందున , పే స్కేల్ లో తగిన మార్పులు చేయాలన్నారు . అన్ని జిల్లాలో సీనియారిటీ లిస్ట్ లను వెంటనే పబ్లిష్ చేయాలని డిమాండ్ చేశారు . అర్హత కలిగిన వారందరికీ పదోన్నతి వచ్చేలా సర్వీస్ రూల్స్ లో తగిన మార్పులు చేయాలని కోరారు . రీసర్వేకి సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .

# మెటాలియన్ పరిశ్రమ కార్మికుడికి గాయాలు

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి రూరల్ మండలం వెలంపాడు వద్ద ఉన్న మెటాలియన్ అలాయ్స్ ప్రైవేటు పరిశ్రమలో కాలుతున్న బొగ్గు మీద పడటంతో ఓ కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. జార?ండ్ రాష్ట్రానికి చెందిన అమిత్(26) గురువారం రాత్రి లెడ్ బ్రాయిలర్ వద్ద పనిచేస్తుండగా కాలుతున్న బొగ్గు శరీరంపై పడింది. దీంతో అమిత్ తీవ్రంగా గాయపడ్డాడు. నలభై శాతం కాలిన గాయాలతో ఉన్న అమిత్ ను పరిశ్రమ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తోంది. పరిశ్రమ కార్మికులకు భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడంతోనే అమిత్ కు ఈ పరిస్థితి తలెత్తిందని సహచర కార్మికులు వాపోయారు. అమిత్ ప్రస్తుతం బాగానే ఉన్నాడనీ, మరో వారం రోజులు గడిస్తే గానీ ఏమి చెప్పలేమని ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు.

# తొట్టంబేడు డిప్యూటీ తాసిల్దార్ గా జీవన్ కుమార్



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి

తొట్టం బేడు మండల డిప్యూటీ తాసిల్దార్ గా జీవన్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలో భాగంగా ఆయన తొట్టంబేడుకు వచ్చారు ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ జగన్ శ్రీకాళహస్తి తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

# మండలంలో భూ సమస్యలను పరిష్కరించాలి



తహసిల్దారు కి వినతిపత్రం అందించిన సిపిఐ

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మండలం లో భూ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ జనార్ధన్ రాజుకి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ నాయకులు మించాల శివకుమార్ హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి రూరల్ మండలంలో ఉన్నటువంటి అమ్మపాలెం చుక్కలు ఎస్టీ కాలనీ కెపి మీట్ట సుబ్బా నాయుడు కండిగ తొండమనాయుడు,భగత్ సింగ్ కాలనీ, ముచ్చువోలు తదితర గ్రామాలలో ఇంటి స్థలాలు లేక ఒకే ఇంటిలో మూడు కుటుంబాల వారు జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల పై కావస్తున్న ఈనాటికీ ఇటు స్థలాలు లేవన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పై గ్రామాల భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి. రాజయ్య ఎం సుబ్రహ్మణ్యం మాసారపు నరసింహారావు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురూ మోడీ దత్తపుత్రులే

హెూదా, పోలవరం, విశాఖ ఉక్కు పై వెన్నుపోటు

సూపర్ సిక్స్ అమల్లో బాబు విఫలం

జగన్ వి జనసమీకరణ-బలప్రదర్శనలు

జగన్ పర్యటనలకు అనుమతులివ్వొద్దు

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్ లు మోడీ దత్తపుత్రులేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. మోడీ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నా దత్తపుత్రులు మాత్రం ఆయనతో అంటకాగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా సోమవారం తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన షర్మిల శ్రీకాళహస్తిలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పర్యటనల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని చేపడుతున్నామని అన్నారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిజాయితీగా ఎండగడుతోంది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు. ప్రత్యేక హెూదా, పోలవరం, విశాఖ ఉక్కుపై మోడీ మాటిచ్చి ద్రోహం చేస్తున్నా ప్రశ్నించలేని నీచ స్థితిలో టిడిపి, జనసేన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడ ంలో చంద్రబాబు కూటమి విఫలమైందని విమర్శించారు. ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం, రాజధాని నిర్మాణానికి నిధులి వ్వకుండా మొండి చేయి చూపుతున్నా బాబు, పవన్ లు మోడీ భజన చేయడం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్ర మేననీ,

## జగన్ పర్యటనలకు అనుమతులివ్వొద్దు

మానవత్వాన్ని మరిచి, అధికారమే లక్ష్యంగా జన సమీకరణ- బల ప్రదర్శనలకు దిగుతున్న వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు పోలీసులు అనుమతులు నిరాకరించాలని షర్మిల సూచించారు. పల్నాడు ఘటనలో ఓ వ్యక్తి తన కారు టైరు కింద పడి ప్రాణాలు కోల్పోతున్నా జగన్ కర్కశంగా ముందుకు సాగారని మండిపడ్డారు. జగన్ కు అసలు పాపభీతి లేదనీ, ప్రాణాలు కోల్పోయిన కార్యకర్త కుటుంబాన్ని కనీసం పరామర్శించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందమందికే అనుమతనీ పోలీసు శాఖ చెబుతున్నా, వేల మందితో జగన్ బల ప్రదర్శనకు వెళ్లారనీ, ఫలితంగానే ఇద్దరు అమాయకులు ప్రాణాలు కోల్పోయినట్లు వివరించారు. తనను చూడడానికి వచ్చిన అభిమానులకు సన్ రూఫ్ ఉన్న కారు నుంచి అభివాదం చేస్తే సరిపోయేదనీ, అలాకాకుండా కారు సైడ్ బోర్డు నుంచి అభివాదం చేయడం ద్వారా తొక్కిసలాటకు కారణమయ్యార ని ఆరోపించారు. జగన్ తన కాన్వాయ్ ని నిబంధనలకు విరుద్ధంగా తీసుకెళుతుంటే పోలీసు శాఖ ఎందుకు ఆపలే కపోయిందని షర్మిల ప్రశ్నించారు. జగన్ కు పోలీసులు అమ్ముడు పోయారని విమర్శించారు. వ్యక్తి ప్రాణాలు పోవడానికి కారణమైన జగన్ కారులోని అందర్నీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జగన్ పర్యటనలకు అనుమతులివ్వొద్దని హితవు పలికారు. అనంతరం జిల్లా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# తొట్టంబేలో విచ్చలవిడిగా గ్రావెల్ మట్టి మాఫియా





## పట్టించుకోని అధికారులు

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండలంలో గ్రావెల్ మట్టి మాఫియా రోజురోజుకు పేట్రేగిపోతున్నారు. ఓరి చెప్పిందే వేదం పెట్టిందే రేటుగా.. వాళ్ళ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు లా సాగిపోతోంది. ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప పట్టించుకున్న పాపను పోలేదు. తొట్టంబేడు మండలంలోని గుండెలు గుంట పంచాయతీ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ఉన్న విరూపాక్షపురం చెరువులో బడా నాయకుల ఆధ్వర్యంలో మట్టి అక్రమ రవాణా చేస్తున్నారు. మూడు రోజులుగా ఎటువంటి అనుమతి లేకుండా రెండు జెసిబి లు, 10 ట్రాక్టర్లు రియల్ ఎస్టేట్ దారులు మట్టి అక్రమ రవాణా చేస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఓ కీలక నాయకుడిని ఆయకట్టు ఛైర్మన్ గా నియమిస్తే ఆయన నే దగ్గరుండి మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని, పలువురు ఆరోపిస్తున్నారు. మట్టి అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు వాపోయారు.

# నాయుడుపేట మున్సిపాలిటీ ఆర్ అండ్ బి స్థలాలు ఆక్రమణ-చోద్యం చూస్తున్న అధికారులు

నాయుడుపేట స్వర్ణ సాగరం జూన్ 23.

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ ఆర్ అండ్ బి స్థలాలతో పాటు డ్రైనేజీ కాలువలు సైతం ఆక్రమణలకు గురవుతున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారు. దీనితో భవన నిర్మాణదారులు యదేచ్ఛగా ఆర్ఎంపీ మున్సిపాలిటీ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు.నాయుడుపేట మండలంలోని మేనకూరు లో సెజ్లో అంతర్జాతీయ పరిశ్రమలు ఏర్పడడంతో నాయుడుపేటకు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చింది.మేనకూరు సెజ్ లోని పరిశ్రమంలో వేలాదిమంది కార్మికులు ఉద్యోగులు పనిచేస్తుండడంతో నాయుడుపేట పట్టణముతో పాటు చుట్టుప్రక్కల ఉన్న ప్రాంతాల్లోని స్థలాల ధరలకు భారీగా రెక్కలు వచ్చాయి.దీనితో ఖాళీగా ఉన్న ఆర్ అండ్ బి మున్సిపాలిటీ స్థలాలను సైతం భవన నిర్మాణ యజమానులు ఆక్రమిస్తున్న పట్టించుకునే వారు కరువయ్యారు. నాయుడుపేట పట్టణంలో కొందరు భవన నిర్మాణదారులు తాము నిర్మించబోయే భవన నిర్మాణాలకు మునిసిపాలిటీలో రెసిడెన్షియల్ ప్లాన్ అప్రూవల్ తీసుకొని కమర్షియల్ భవన నిర్మాణాలు చేపడుతున్నారు. దీనికి తోడు భవన నిర్మాణాల ముందు ఉన్న సుమారు 15 అడుగుల ఆర్ అండ్ బి మున్సిపాలిటీ స్థలాలు ఆక్రమించి పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాగే డ్రైనేజీ కాలువలు పై స్లాబు ,బండలు వేసి మూసి వేస్తున్నారు. దీనితో పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసే వీలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతోపాటు విపరీతంగా దోమలు వృద్ధి చెంది పట్టణ ప్రజలను పీడిస్తున్నాయి. దేశ విదేశాల నుండి వివిధ రకాల వస్తువులు పరికరాలను తీసుకుని వెళ్లే భారీ వాహనాలు నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు నుండి ఎల్ ఏ సాగరం,లోతువాని గుంట,పిచ్చిరెడ్డి తోపు మీదుగా పార్క్ సెంటర్ నుండి మేనకూరు సెజ్ కు చేరుకుంటున్నాయి. ఎంతో ప్రాధాన్యత ఉన్న ఈ రహదారి ఆక్రమణలతో కుచించుకుపోతుంది. పిచ్చి రోడ్డు తోపు ప్రాంతంలో నూతనంగా భవన నిర్మాణాలు చేపడుతున్న వారు ఆర్ అండ్ బి మున్సిపల్ స్థలాలను ఆక్రమించి పార్కింగ్ టైల్స్ వేస్తున్న పట్టించుకునేవారు కరువయ్యారు. తమ భవన నిర్మాణాల ముందు పార్కింగ్ ప్రదేశాలుగా ఆర్ అండ్ బి మున్సిపల్ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత అధికారులకు చీమకుట్టినట్లయినా లేదని వార్తలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మునిసిపాలిటీ ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.





## మహేశ్‌బాబుతో కలిసి పనిచేసినప్పుడు గిల్టీగా ఫీలయ్యా..

అతడు, సైనికుడు సినిమాల్లో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు తో జోడీ కట్టింది హీరోయిన్ త్రిష నిజానికి ఈ బ్యూటీకి మహేశ్ సినీ ఇండస్ట్రీలోకి రాకముందే తెలుసు. వీరిద్దరూ చెన్నైలోనే కాలేజీ విద్య పూర్తి చేశారు. మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా మహేశ్, త్రిష మధ్య పరిచయం ఏర్పడింది. కానీ యాక్టర్స్ అవుతామని అస్సలు అనుకోలేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. అదే ఇంటర్వ్యూలో మహేశ్ గురించి మరిన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

షూటింగ్ అయిపోగానే..

త్రిష మాట్లాడుతూ.. మహేశ్ అద్భుతమైన నటుడు. నాకు ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. పెద్ద స్టార్ అయినప్పటికీ తోటి నటులను ఎంతో గౌరవిస్తారు. చాలామందికి అది చేతకాదు. తను చాలా ప్రొఫెషనల్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు. నాకేమో.. షూటింగ్ అయిపోగానే అలసటతో త్వరగా ఇంటికి వెళ్లిపోదామనిపిస్తుంది. కానీ వేకువజామునే సెట్‌కు వచ్చిన మహేశ్ మాత్రం రాత్రి 10.30 గంటలవరకు అక్కడే ఉంటాడు. అలా ఆయనతో కలిసి పనిచేసేటప్పుడు గిల్టీగా ఫీలయ్యాను.

ఎప్పుడూ మానిటర్ దగ్గరే..

తను వానిటీ వ్యాన్‌కు వెళ్లగా నేనెప్పుడూ చూడలే దు. తన సీన్ షూట్ లేనప్పుడు కూడా.. మానిటర్ దగ్గరే కూర్చునేవారు అని చెప్పుకొచ్చిం ది. త్రిష చివరగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. మహేశ్‌బాబు సినిమా చేస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.




## ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేసిన కథతో హిట్టుకొట్టిన యంగ్ హీరో..

2013లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది ఓ సినిమా. చిన్న చిత్రంగా అడియన్స్ ముందుకు వచ్చి సంచలనం సృష్టించింది. అంతేకాదు.. తక్కువ సమయంలోనే ఆ మూవీ ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. అయితే ఆ చిత్రాన్ని ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేశారు. చివరకు ఓ యంగ్ హీరో ఆ సినిమా చేసేందుకు ముందుకు వచ్చారు. కట్ చేస్తే ఆ మూవీ ఏకంగా 55 అవార్డులు గెలుచుకుంది. అందులో అతడి అద్భుతమైన నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా.. ? అదే భాగ్ మిల్కా భాగ్.. బాలీవుడ్ ఇండస్ట్రీలో సెన్సేషన్ అయిన మూవీ. రాకేష్ ఓం ప్రకాష్ మెహ్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రన్నర్ మిల్కా సింగ్ జీవితం ఆధారంగా రూపొందించారు. ఇందులో ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే ఈ సినిమాను ఫర్హాన్ అక్తర్ కంటే ముందు బీటౌన్ ఇండస్ట్రీలో పాపులర్ అయిన అమిర్ ఖాన్, హృతిక్ రోషన్, రణవీర్ సింగ్ లకు వినిపించారు. కానీ ఈ ముగ్గురు బయోపిక్ సినిమాను చేసేందుకు ముందుకు రాలేదట. ఈ విషయాన్ని రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తన ఆత్మకథ 'ది స్ట్రేంజర్ ఇన్ ది మిర్రర్'లో రాసుకొచ్చారు. 'నేను ఈ కథను హృతిక్ రోషన్‌కి చెప్పాను. కానీ అప్పటికే అతడి చేతిలో క్రిష్ సినిమాలు ఒప్పుకోవడం వల్ల ఈ సినిమాకు నో చెప్పారు. ఆ తర్వాత నాతో కలిసి రంగ్ దే బసంతి సినిమా చేసిన అమిర్ ఖాన్ సైతం ఈ మూవీని రిజెక్ట్ చేశారు. అప్పుడు ఈ సినిమాకు రణవీర్ సింగ్ సరిపోతాడని అనుకున్నాను. కానీ అతడు కూడా ఈ సినిమాను వదిలేశాడు. కేవలం 15 నిమిషాలు కథ విన్న ఫర్హాన్ అక్తర్ మాత్రం వెంటనే ఒప్పుకున్నాడు" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమాను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.168 కోట్లు రాబట్టింది. అంతేకాకుండా ఈ సినిమాకు ఉత్తమ కొరియోగ్రఫీకి రెండు జాతీయ అవార్డులను గెలుచుకుంది. అలాగే . ఫర్హాన్ అక్తర్ ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నారు. నివేదికల ప్రకారం ఈ సినిమా మొత్తం 55 అవార్డులు గెలుచుకుందట. ప్రస్తుతం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది.

## బాక్సాఫీస్ వద్ద కుబేర.. వీకెండ్‌లో ఎన్ని కోట్లు వచ్చాయంటే?

ధనుశ్, నాగార్జున కీలక పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం కుబేర. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. తొలిరోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. ఈ మూవీకి ప్రపంచవ్యాప్తందా మూడు రోజుల్లోనే రూ.87 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ వసూళ్లతో ఈ వీకెండ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా తొమ్మిదో స్థానంలో నిలిచింది. హాలీవుడ్ హీరో డకోటా జాన్సన్ నటించిన మెటీరియలిస్ట్స్ మూవీని అధిగమించింది. ఇండియా వ్యాప్తంగా చూస్తే మూడు రోజుల్లో కుబేర మూవీ రూ.48.60 కోట్ల నికర వసూళ్లను సాధించింది. దేశవ్యాప్తంగా రూ. 57 గ్రాస్ కోట్ల వసూళ్లు రాబట్టింది. ఓవర్‌సీస్‌లో రూ.23 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఓవరాల్‌గా రూ.80 కోట్లకు పైగా కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే నాగ చైతన్య చిత్రం తండేల్ రూ.88.25 కోట్ల వసూళ్లను అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ ప్రధాన పాత్ర పోషించారు. మరోవైపు అదే రోజు విడుదలైన ఆమిర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్ సినిమా రూ.88 కోట్ల కలెక్షన్స్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలపరంగా చూస్తే హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్, 28 ఇయర్స్ లేటర్, ఎలియో వంటి చిత్రాలు ఈ జాబితాలో ముందంజలో ఉన్నాయి. బాలేరినా మూవీ సితారే జమీన్ పర్‌కు కాస్తా దగ్గరగా ఉంది.



## కాజల్ ఫ్యామిలీ వెకేషన్.. ఏకంగా బికినీలో దర్శనమిచ్చిందిగా..!



కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ పెళ్లైన తర్వాత సినిమాలు తగ్గించింది. పూర్తిగా తన సమయాన్ని ఫ్యామిలీకి కేటాయిస్తుంది. ఏదో అడపాదడపా మాత్రమే సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు, గౌరవం దక్కించుకుంది కాజల్. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక మొదలుకుని అన్ని విధాలుగా హుందాగా వ్యవహరించడం, ఒక వివాహితగా బాధ్యతాయుతంగా ఉండడం చూడముచ్చటగా అనిపిస్తుంది. తల్లి అయినప్పటి నుండి అయితే కొడుకు ఆలనాపాలనా చూసుకుంటూ సరదాగా గడుపుతుంది. ఎక్కడికి వెళ్లిన కొడుకుని తీసుకొనే వెళుతుంది. తాజాగా కాజల్ అగర్వాల్ మాల్దీవ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది. కుమారుడు, కొడుకుతో పాటు తన చెల్లి నిషా అగర్వాల్‌తో ఫుల్ చిల్ అవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఈ సారి బికినీ వేసి కుర్రాళ్ల మతులు పోగొట్టింది. వైట్ కలర్ బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తున్న కాజల్‌ని చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ చెల్లి నిషా అగర్వాల్ కూడా హీరోయిన్ అన్న విషయం తెలిసిందే. ఇద్దరు బికినీలో కనిపిస్తూ తెగ ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వారి పిక్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. మొత్తానికి కాజల్ అగర్వాల్ తన మదర్ డ్యూటీని నిర్వర్తిస్తూనే ఎప్పటికప్పుడు కొడుకుతో ఉన్న ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా మరింతగా ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. కాజల్ నటించిన కన్నప్ప సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమాలో గెస్ట్ పాత్రలో మాత్రమే కనిపిస్తుంది. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో అక్కగా, అమ్మగా కాజల్ నటిస్తే కచ్చితంగా మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. మరి కాజల్ అలా నటించేందుకు సిద్ధమేనా , లేకుంటే హీరోయిన్‌గానే మరికొన్నాళ్లు కొనసాగిస్తుందా చూడాలి. 2020లో పెళ్లి చేసుకున్న కాజల్ 2022 ఏప్రిల్ 19న కుమారుడు నీల్ కిచ్లూకి జన్మనిచ్చింది. ఇక అప్పటి నుండి కాజల్ అగర్వాల్ సినిమాలకి కాస్త దూరంగానే ఉంటుంది.

## నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయనకు మాత్రమే: చిరంజీవి



శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వచ్చిన తాజా చిత్రం కుబేర. ఈ మూవీకి విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ వస్తోంది. ధనుశ్ కీలక పాత్ర పోషించిన ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున కూడా నటించారు. ఈ సినిమా సక్సెస్ కావడంతో మేకర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. నాగార్జున ఎవరి కాళ్లకు దండ పెట్టడు.. ఒక్క ఆయనకు తప్పా.. అని అన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ..'నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయన మీ నాన్నగారి( సునీల్ నారంగ్ తండ్రి నారాయణ్‌దాస్ నారంగ్) కాళ్లకు తప్పా. నాకు ఆయన అంతే ఇష్టం. ఆయన గౌరవాన్ని నిలబెడుతూ మీరిద్దరు కూడా వెళ్లడం చాలా గర్వంగా ఉంది. అంతేకాకుండా థర్డ్ జనరేషన్ జాన్వీ కూడా అదే బాటలో వెళ్తోంది. మళ్లీ మాతో సినిమా చేయొచ్చు కదా అని సునీల్ నారంగ్ నాతో అన్నారు. మా నాన్నగారు మీ సినిమాలు చేసి బాగా డబ్బులు సంపాదించాం. కానీ ఆ తర్వాత అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ పెట్టిన తర్వాత మీకు సినిమాలు రాకుండా పోయాయి కదా (నవ్వుతూ). ఇక మీ మూడో తరం నిర్మాత జాన్వీకి ఆల్ ది బెస్ట్. ఇక జాన్వీతో కూడా సినిమా చేస్తే మూడు జనరేషన్స్‌తో చేసినట్లవుతుందని' చిరంజీవి అన్నారు.